మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | సోమవారం • 05-06-2023 • సంపుటి:7 • సంచిక: 125 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యేష్ఠ మాసం, సోమవారం, తిథి :పాడ్యమి ఉ.06.39 వరకు, నక్షత్రం: మూల, ఉ : 1.23 వరకు, వర్జ్యం: ఉ.10.07-11.34 వరకు, దుర్ముహూర్తం: మ.12.40-01.32 వరకు, రాహుకాలం: ఉ.7.22-8.59 వరకు

రాబోయే నాలుగు రోజులు

వర్షాలు..

ఎల్లో అలర్ట్ జారీ

వివరాలు 2

కొండచరియలు విరిగిపడి

14 మంది మృతి

2

దుర్మార్గులు మళ్లీ వస్తే

రైతుబంధుకు రాం రాం..

గత ప్రభుత్వాల పాలనలో
ఎన్నో ఇబ్బందులు పడ్డాం
మన చెరువులన్నీ ఒకనాడు
ఎండిపోయి గందరగోళంగా ఉండేవి
ఇవాళ బ్రహ్మాండంగా చెరువులను
నింపుకుంటున్నాం
రూ.12వేలకోట్లు ఖర్చు పెట్టి
ప్రభుత్వం ఉచిత కరెంటు ఇస్తుంది
మళ్లీ ఆ దుర్మార్గులు వస్తే కరెంటు పోతుంది

దళితబంధుకు జై భీమ్ : సీఎం కేసీఆర్

రైతుబంధు రాంరాం, దళితబంధుకు జై భీమ్ అనే వారు రాల్నా.. ప్రజలే నిర్ణయించాలి. ఎన్నికలు దగ్గరికి వచ్చినయ్ కాబట్టి అడ్డం పొడుగు, ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారు. గోండుగూడాలు, లంబాడి తండాలు బాగుపడాలని ఎన్నో సంవత్సరాలు కొట్లాడారు. గ్రామ పంచాయతీలు కావాలని కోరారు. 60 సంవత్సరాల్లో ఎవరైనా చేశారా? తెలంగాణ ప్రభుత్వం 196 గ్రామ పంచాయతీలను గిరిజనుల కోసం ఏర్పాటు చేశారు. ఇవాళ బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతున్నాయి. రాబోయే రోజుల్లో ఎవరికైతే సొంత జాగలున్నాయో.. నియోజకవర్గానికి 3వేల చొప్పున గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షలు మంజూరు చేస్తున్నాం. యాదవ సోదరులకు రెండో విడత కింద గొర్రెల పంపిణీని చేపట్టబోతున్నాం..

– సీఎం కేసీఆర్

వివరాలు 2

టీడీపీతో బీజేపీ పొత్తు ఊహాగానాలే

అమిత్ షా, నడ్డాను చంద్రబాబు కలిస్తే తప్పేంటి? : బండి సంజయ్

హైదరాబాద్, జూన్ 4 (మనం న్యూస్) : టీడీపీతో బీజేపీ పొత్తు ఊహాగానాలేనని బీజేపీ నేత బండి సంజయ్ తోచిపుచ్చారు. కేంద్రమంత్రి అమిత్షా, బీజేపీ నేత నడ్డాలను టీడీపీ అధినేత చంద్రబాబు కలవడంలో తప్పేంటి? అని ప్రశ్నించారు. గతంలో పశ్చిమబెంగాల్ సీఎం మమత, తమిళనాడు సీఎం స్టాలిన్, బీహార్ సీఎం నితీష్ వంటి ప్రతిపక్ష నేతలు కూడా.. ..మిగతా 2లో

ఒడిశా ప్రమాదంపై సీబీఐ విచారణకు రైల్వే బోర్డు సిఫారసు

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

2

రైల్వే మంత్రి రాజీనామా చేయాలి

రాహుల్ గాంధీ డిమాండ్

చరిత్రలోనే ఘోర రైలు ప్రమాదాల్లో ఒకటిగా నిలిచిపోయింది

దేశానికే తలమానికంగా తెలంగాణ పోలీస్ యంత్రాంగం

భద్రతకు, భరోసాకు మారుపేరు

ప్రశాంతతకు చిరునామా తెలంగాణ : కేటిఆర్

హైదరాబాద్, జూన్ 4 (మనం న్యూస్) : భద్రతకు, భరోసాకు మారుపేరు, ప్రశాంతతకు చిరునామా తెలంగాణ అని మంత్రి కెటిఆర్ అన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో శాంతి భద్రతల నిర్వహణలో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలను ఉపయోగిస్తూ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా పటిష్టమైన శాంతిభద్రతల నిర్వహణతో పెట్టుబడులకు ఆకర్షణీయమైన రాష్ట్రంగా పేరుగాంచిందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ..మిగతా 2లో

మహిళల భద్రత బాధ్యత

సీఎం కేసీఆర్‌దే

ప్రభుత్వం ఆడబిడ్డల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, జూన్ 4 (మనం న్యూస్) : రాష్ట్రంలో మనకు కనిపిస్తున్న పోలీసులు మూడు సింహాలైతే కనపడకుండా.. వాళ్ల వెనుక ఉండి నడిపించే నాలుగో సింహం కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్లో హోంశాఖ నిర్వహించిన మహిళా సురక్ష సుంబురాల్లో కవిత పాల్గొన్నారు. తెలంగాణలో ఆడబిడ్డలకు ప్రాధాన్యం ఇచ్చే మంచి సంస్కృతి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆడపిల్లల భద్రత, సంక్షేమ బాధ్యతలను సీఎం కేసీఆర్ తీసుకున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పడిన కొద్దికాలంలోనే షీ టీమ్స్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆడపిల్లలపై కన్నెత్తి చూస్తే ..మిగతా 2లో

రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉంది

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సురక్ష దినోత్సవం

బీజేఆర్ చౌరస్తా నుంచి పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ

ప్రజలు ధైర్యంగా అర్ధరాత్రి రోడ్లమీద తిరుగుతున్నారంటే పోలీసుల వల్లే : హరీష్ రావు

సిద్దిపేట, జూన్ 4 (మనం న్యూస్) : తెలంగాణ వస్తే మావోయిస్టులు పెరుగుతారని అన్నారని, కానీ.. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉందని మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. ప్రజలు ధైర్యంగా అర్ధరాత్రి రోడ్లమీద తిరుగుతున్నారంటే పోలీసుల వల్లే అని చెప్పారు. రాత్రి, పగలు, పండగ, పబ్బం అనే తేడా లేకుండా 24 గంటలు, ..మిగతా 2లో

తెలంగాణ ప్రభుత్వంలో

రైతులకు పెద్దపీట

సిఎస్ శాంత కుమారి

భూదాన్ పోచంపల్లి, జూన్ 4 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులకు ఎక్కువ ప్రాధాన్యత కలిగిస్తూ ఎన్నో ..మిగతా 2లో

మరో మెడికో విద్యార్థి ఆత్మహత్య..

ప్రీతి ఘటన మరవకముందే ఇప్పుడు మళ్లీ అలాంటి ఘటనే

వేధింపులా? చదువు ఒత్తిడా? మానసికంగా ఆత్మస్థైర్యం కోల్పోయిందా?

వివరాలు 2

మంచిమాట

నిన్న మనకు బాగా లేకపోయిన.. నేడు పర్వాలేదన్నా.. రేపు బావుండాలన్నా.. అది మనం చేసే పనులపై ఆధారపడి ఉంటుంది

శుభోదయం

రైల్వే మంత్రి రాజీనామా చేయాలి

న్యూఢిల్లీ, జూన్ 4 : వందలాది కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపిన ఒడిశా దుర్ఘటన చరిత్రలోనే ఘోర రైలు ప్రమాదాల్లో ఒకటిగా నిలిచిపోయింది. ఒడిశాలోని బాలాసోర్లో జరిగిన రైలు ప్రమాద ఘటనపై పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుండగా ఈ దుర్ఘటన ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్టగా విపక్ష నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఒడిశా రైలు ప్రమాదం ఘటనపై కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. 270 మందికి పైగా ప్రాణాలు విడిచినా ప్రభుత్వం జవాబుదారీతనం కొరవడిందని ట్విట్టర్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధాకర ఘటనకు బాధ్యత తీసుకోవడం నుంచి మోదీ ప్రభుత్వం పారిపోలేదని వ్యాఖ్యానించారు. ఈ ఘటనకు రైల్వే మంత్రిని బాధ్యుడిని చేస్తూ ప్రధాని మోదీ తక్షణమే మంత్రి రాజీనామాను కోరాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కాగా, ఒడిశాలో రైళ్ల ప్రమాదానికి సంబంధించిన కారణాలపై ఇప్పటికే రైల్వే సేఫ్టీ కమిషనర్ దర్యాప్తు చేసి నివేదిక పూర్తి చేశారని.. రిపోర్టు తమకు అందాల్సి ఉందని రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ తెలిపారు. నివేదిక అందిన తర్వాతే ప్రమాదంపై పూర్తి స్పష్టత వస్తుందని అన్నారు. అయితే నివేదిక రావడానికి ముందే బాధ్యులను గుర్తించామని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఇంటర్లాకింగ్ను మార్చడం ద్వారానే ప్రమాదం జరిగిందని చెప్పారు. బాధ్యులను కూడా గుర్తించామని తెలిపారు. కవచ్కు, ప్రమాదానికి సంబంధం లేదని తెలిపారు. ప్రస్తుతం తమ ఫోకస్ మొత్తం పునరుద్ధరణ పనులపైనే ఉన్నట్లుగా కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

ఒడిశా ప్రమాదంపై సీబీఐ విచారణకు రైల్వే బోర్డు సిఫారసు

న్యూఢిల్లీ, జూన్ 4 : ఒడిశా రైలు ప్రమాదం ఘటనను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ విచారణకు రైల్వే బోర్డు సిఫారసు చేసిందని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదివారం తెలిపారు. భువనేశ్వర్లో విలేకరులతో మాట్లాడుతూ అశ్విని వైష్ణవ్ మీడియా సమావేశం నిర్వహించారు. రైల్వే బోర్డు మొత్తం కేసును పూర్తిస్థాయి దర్యాప్తు కోసం సీబీఐకి సిఫారసు చేస్తోందన్నారు. అన్నింటిని దృష్టిలో పెట్టుకొని.. ఇప్పటి వరకు ఎలాంటి పరిపాలనాపరమైన సమాచారం వచ్చినా దర్యాప్తును సీబీఐతో జరపాలని బోర్డు నిర్ణయించిందని వివరించారు. అయితే, ప్రమాదానికి మూల కారణాన్ని, దానికి బాధ్యులైన 'నేరస్తులను' గుర్తించామన్న ఆయన.. కొద్ది గంటల్లోపే సీబీఐకి సిఫారసు చేస్తున్నట్లు తెలుపుడం గమనార్హం. ఇంకా ఆయన మాట్లాడుతూ.. సంఘటనా స్థలంలో సహాయక కార్యక్రమాలు పూరయ్యాయన్నారు. సంఘటనా స్థలంలో పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రైల్వే ట్రాక్కు సంబంధించిన పనులు పూర్తయ్యాయని, ఓవర్హెడ్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. బాధితులకు ఆసుపత్రుల్లో చికిత్స కొనసాగుతుందన్నారు.

మరో మెడికో విద్యార్థి ఆత్మహత్య..

ఖమ్మం, జూన్ 4 (మనం న్యూస్) : రాష్ట్రంలో వైద్య విద్య చదువుతున్న విద్యార్థుల వరస ఆత్మహత్యలు కలకలం రేపుతున్నాయి. ఇటీవల వరంగల్లోని కాకతీయ మెడికల్ కాలేజీలో చదివిన మెడికో ప్రీతి ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ ఘటన మరవకముందే ఇప్పుడు మళ్లీ అలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఖమ్మంలోని సముద్రాల మానస (22) అనే వైద్య విద్యార్థిని పెట్రోల్ పోసుకొని నిప్పంటి చుకుని ఆత్మహత్య చేసుకుంది. వరంగల్కు చెందిన మానస ఖమ్మంలోని మమత మెడికల్ కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతోంది. వైద్య కళాశాల ఎదురుగా ఉన్న హాస్టల్లో ఉంటోంది. హాస్టల్ భవనంలోనే గదిలో నిప్పంటించుకొని బలవన్మరణానికి పాల్పడింది. ఆమె మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. అయితే ఆమె ఎందుకు ఇలా ఆత్మహత్య చేసుకుందో అనే విషయాలపై ఇంకా స్పష్టత లేదు. వేధింపులా? చదువు ఒత్తిడా? మానసికంగా ఆత్మస్థైర్యం కోల్పోయిందా అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉంది

(మొదటిపేజీ తరువాయి)

365 రోజులు కష్టపడేది మన పోలీసులే అన్నారు. కొన్ని సందర్భాల్లో పోలీసులు ఒత్తిడికి గురవుతారని చెప్పారు. సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన 'సురక్షా దినోత్సవ కార్యక్రమం'లో మంత్రి హరీష్ రావు ఈ కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్రం బాగుండాలంటే లా అండ్ ఆర్డర్ బాగుండాలని, అప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని మంత్రి హరీష్ రావు చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత మంత్రికి ఏ కారు ఉందో.. అదే కారు మారుమూల ప్రాంతాల్లో ఉండే ఎస్ఐ కూడా ఉందన్నారు. డయల్ 100 నెంబర్ ప్రజల్లో నమ్మకాన్ని పెంచిందన్నారు.

కొండచరియలు విరిగిపడి 14 మంది మృతి

బీజింగ్, జూన్ 4 : చైనాలో ఘోర ప్రమాదం జరిగింది. అటవీ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి 14 మంది మృతిచెందారు. ఐదుగురు గల్లంతయ్యారు. నైరుతి చైనాలోని సిచువాన్ ప్రావిన్స్లోని జిన్కెహీ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. జూన్ 4వ తేదీ ఆదివారం ఉదయం ఆరు గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగిందని చైనా ప్రభుత్వ అధికారులు తెలిపారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే సహాయక బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టాయని వెల్లడించారు. ప్రస్తుతం ప్రమాదం జరిగిన ప్రాంతంలో సుమారు 40 వేల మంది వరకు నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో వర్షాలు పడుతున్నాయని.. వాటి వల్లే ఈ ప్రమాదం జరిగిఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.

దుర్మార్గులు మళ్లీ వస్తే రైతుబంధుకు రాం రాం..

నిర్మల్, జూన్ 4 (మనం న్యూస్) : నిర్మల్ జిల్లా కలెక్టరేట్, బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు ప్రారంభోత్సవం అనంతరం ఎల్లపెల్లిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ గారు పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నిర్మల్ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు, మండల కేంద్రాలకు, మున్సిపాలిటీలకు భారీగా నిధులు మంజూరు చేశారు. ఆదివారం నిర్మల్ జిల్లా ఏర్పాటు చేసు కున్న తర్వాత బ్రహ్మాండంగా నిర్మల్ కలెక్టరేట్ నిర్మాణం చేసుకున్నాం. కలెక్టరేట్ను ప్రారంభించాం. సంతోషంగా ఉంది. నిర్మల్ జిల్లాలో 396 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ పంచాయతీలకు కూడా ప్రత్యేకంగా రూ.10లక్షల చొప్పున నిధులు ఇస్తున్నాం. అదే విధంగా నిర్మల్, ముథో ల్, ఖానాపూర్ మున్సిపాలిటీలకు రూ.25 కోట్ల చొప్పున ప్రకటిస్తున్నాం. ఇవి కాకుండా నిర్మల్ జిల్లాలో 19 మండల కేంద్రాలకు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నాం అని ప్రకటించారు. ఇటీవల విడుదలై పదో తరగతి ఫలితాల్లో మొత్తం తెలంగాణలోనే నిర్మల్ జిల్లా నంబర్ వన్గా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. నిర్మల్ జిల్లా టీచర్లను, విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. బాస ర సరస్వతి అమ్మవారి ఆలయాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకోబోతు న్నాం. రాబోయే రోజుల్లో పునాది రాయి కోసం రాబోతున్నాం. అద్భుత ఆలయం నిర్మించుకుందాం అని కేసీఆర్ పేర్కొన్నారు. ఒకనాడు మారు మూల జిల్లా, అడవి జిల్లా అని పేరున్న ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. కొత్తగా మూడు మెడికల్ కాలేజీలు వచ్చాయి. మన ప్రభుత్వం ప్రారంభించినటువంటి పేదల కోసం నిర్మించే 2వేల డబుల్ బెడ్రూం ఇండ్లకు శంకస్థాపనం చేశాం. పేదవాళ్లను ఆదుకోవాలనే ఉద్దేశంతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అని కేసీఆర్ స్పష్టం చేశారు.

ఎవరైతే ధరిణి బంగాళాఖాతం వేస్తామన్నా.. ఆ దుర్మార్గులనే బంగాళాఖాతంలో విసిరేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల తీరుపై ధ్వజమెత్తారు. 'గతంలో రెవెన్యూ శాఖలో భయంకరమైన దోపిడీ జరిగేది. ఎవరి భూమి ఎవరి చేతుల్లో ఉండేదో తెలిసేది కాదు. నిన్న ఉన్న భూమి తెల్లవారే సరికి పహనీలు మారిపోయేవి. ఈ మధ్య కాంగ్రెస్ నేతలు ధరణి పోర్టల్ను తీసి బంగాళాఖాతంలో విసిరేస్తామంటున్నారు. మళ్లీ పైరవీకారులు రావాలి. వీఆర్వోలు రావాలి. రైతుబంధు ఏ విధంగా వస్తుంది. హైదరాబాద్లో ప్రభుత్వం బ్యాంకులో వేస్తే.. బ్యాంకు నుంచి మీకు

మెస్సేజ్లు వస్తున్నయ్. రైతు చనిపోతే ఏవిధంగా రైతుబీమా వస్తుంది. ఎవరూ మాట్లాడకుండా, దరఖాస్తు ఇవ్వకుండానే, ఆఫీసులకు వెళ్లకుండా ఎనిమిదిరోజుల్లోనే రూ.5లక్షల వారి ఇంటికి వస్తుంది. అదేవిధంగా ప్రభుత్వమే వడ్లు కొనుగోలు చేస్తే.. డబ్బులు ఖాతాల్లో జమ చేస్తున్నాం' అని తెలిపారు.

ధరణితోనే ఖాతాల్లోకి డబ్బులు

'గతంలో చాలా బాధలుపడేది. బీటీకి, మార్కెట్యార్డుకి, అంగడికి పోయిది. రోజుల తరబడి పడావ్పడేది. ఎవరి ఊరిలో వారు అమ్ముకునేలా 7వేల కేంద్రాలు ఏర్పాటు చేసి.. కొన్న వడ్ల డబ్బులు బ్యాంకుల వేస్తే.. ఖాతాల్లోకి వస్తున్నాయి. ధరణి పోర్టల్ తీసి వేస్తే ఇవన్నీ జరుగుతాయా? మరి ధరణి ఉండాలా? లేదా? ఎవరైతే ధరిణి బంగాళాఖాతం వేయమన్నారో వారిని బంగాళాఖాతంలో విసిరేయాలి. ఎవరైతే వీఆర్వోలు, పట్వారీలు, పరేషన్ చేయడానికి, భూములు గోల్మాల్ చేసేందుకు ఎవరైతే దుర్మార్గం చేస్తున్నారు. ఇటీవల మహారాష్ట్రకు వెళ్తే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. వడ్లు కొన్న డబ్బులు ఖాతాల్లో వేస్తారా? చచ్చిపోతే బ్యాంకులోకి వస్తాయా? రైతుబంధు సైతం బ్యాంకులకు వస్తదా? అని ఆశ్చర్యపోతున్నారు. మళ్లీ పాత పరిపాలన, కాంగ్రెస్ పరిపాలన చూడలేదా? వీఆర్వోల దోపిడీ, పహనీలు మార్చేయడం, భూమి రికార్డులు మార్చేడం చూడలేదా? ఇవాళ రిజిస్ట్రేషన్ కావాలంటే 15 నిమిషాల్లో అయిపోతుంది. పట్టా కావాలంటే 10 నిమిషాల్లో అవుతుంది. ధరణి తీసివేస్తే మళ్లీ ఎన్ని రోజులు తిరగాలి? ఎన్ని దరఖాస్తులు పెట్టాలి? అందరు నాకు గట్టిగా చెప్పాలి. ధరణి ఉండాలా? తీసివేయాలా?' అని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. దీనికి జనం ధరణి ఉండాలంటూ నినదించారు.

రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు

'మిమ్మల్ని ఒక్కటే కోరుతున్నా. ఈ దుర్మార్గులు 50సంవత్సరాలు, రాష్ట్రాన్ని పరిపాలించి మంచినీళ్లు కూడా ఇవ్వలే. ఇవాళ ప్రతి ఇంట్లో నల్లా బిగించి మంచినీళ్లు తెచ్చుకుంటున్నాం. ఎస్సారెస్పీ ఎండిపోకుండా శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకాన్ని పెట్టుకున్నాం. కోట్ల టన్నుల ధాన్యం పండించుకున్నాం. రాష్ట్రం ఇలాగే ఉండాలంటే మీ అందరి మద్దతు, ఆశీస్సులు బీఆర్ఎస్ పార్టీకి ఉండాలి. మీ మద్దతు మరింత ముందుకుపోవాల్సిన అవసరం ఉంది. రాబోయే టర్మ్లో ఎన్నికలు పూర్తయ్యాక ఇవాళ ఉన్న పద్ధతి కాకుండా ఫుడ్ ప్రాసెసింగ్ చేసి రైతుకు ఎక్కువ డబ్బులు వచ్చేలా మార్కెట్కు పంపేలా కొత్త ప్రణాళికలు ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఏ తాలూకాకు ఇబ్బడిముబ్బడిగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువకులందరికీ అక్కడే ఉద్యోగాలు దొరికే పరిస్థితులు తెస్తున్నాం' అన్నారు.

దేశానికే తలమానికంగా తెలంగాణ పోలీస్ యంత్రాంగం

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా ఆదివారం సురక్షా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా తెలిపారు. పోలీసులు, ఇతర సంబంధిత శాఖల్లోని సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. దేశానికే తలమానికంగా తెలంగాణ పోలీస్ యంత్రాంగం ఉందన్నారు. ప్రభుత్వం పోలీసు వ్యవస్థని పూర్తిగా అధునీకరించి, అవసరాల మేర పునర్వ్యవస్థీకరించి ఆధునిక హంగులతో కూడిన కొత్త వాహనాలతో పోలీసింగ్ని మరింత పటిష్ట పరించిం దన్నారు. కమిషనరేట్లు, కొత్త పోలీస్ స్టేషన్ల పెంపు, సరికొత్త జిల్లా ఎస్పి కార్యాలయాల భవనాలతో పోలీసు వ్యవస్థ ముఖచిత్రమే మారిపోయిం దన్నారు. మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ 'షి టీమ్స్', 'షి క్యాబ్స్' వంటి వినూత్న ఆలోచనలతో ఆడబిడ్డల రక్షణకి కెసిఆర్ ప్రభుత్వం భరోసానిస్తుంది. దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన షి టీమ్స్ అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయి. ప్రపంచంలో అత్యధిక సిసిటివిలతో పటిష్టమైన శాంతిభద్రతల నిర్వహణ చేస్తున్న నగరాల్లో హైదరాబాద్ అగ్రభాగాన ఉన్నది' అని పేర్కొన్నారు. మతకలహాలు లేని ప్రశాంతమైన నగరంగా హైదరాబాద్లో ప్రజలు విరాజిల్లుతున్నారని కెటిఆర్ అన్నారు. 'ఒకప్పుడు మత కల్లోలాలతో నష్టపోయిన హైదరాబాద్ మహానగరంలో గత తొమ్మిదేళ్లుగా ఒక్క మతకలహం కూడా లేదు. వరుసగా కొన్నేళ్ల పాటు అత్యంత నివాసయోగ్య నగరంగా హైదరాబాద్ నగరం అంతర్జాతీయ గుర్తింపు పొందటంలో ఎటువంటి ఆశ్చర్యం లేదు. మత సామరస్య పరిరక్షణ విషయంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సురక్షా దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో ఎనలేని సేవలు అందజేస్తున్న పోలీసులు, ఇతర సంబంధిత శాఖల్లోని ప్రతి ఒక్కరికీ శిరసు వంచి నమస్కరిస్తున్నాను' అని కెటిఆర్ ట్వీట్ చేశారు.

తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)

పథకాలను రుపు కల్పించడంలో రైతులకు ప్రయోజనాలు కలిగిస్తూన్న రైతులకు పెద్దపీట వేయడం జరిగిందని తెలంగాణ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అన్నారు. మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి పాల్గొనడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం భూదాన్ పోచంపల్లికి వచ్చినప్పుడు బిటు వాలిన భూములతో ఉండేది నేడు ఎక్కడ చూడు వచ్చేటి వాతావరణం ఎక్కువ దిగుబడి నన్నే ఆశ్చర్యానికి గురిచేస్తుంది, తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాలు 21 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ వేడుకలలో భాగంగా నేడు మా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రైతు వేదికలో రైతు దినోత్సవం ఘనంగా జరుపుకున్నాం వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం అంతేకాకుండా ముఖ్యమం త్రి కేసీఆర్ ఒక రైతుబిడ్డగా ఆలోచించి వ్యవసాయ రంగం కోసం సమగ్రమైన కార్యాలయం చేయడంలో ఎంతో కృషి చేయడం జరిగిం దని అన్నారు, ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, డిసిపి రాజచంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పంచాయతీ అధికారి సు నంద, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, జలాల్పూర్ గ్రామ సర్పంచ్ పర్నే రజిత, మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ కందాడి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, రైతు బంధు సేవాసమితి కోఆర్డినేటర్ రావుల శేఖర్ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్, రెడ్డి పిఎస్ఎఫ్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, ఎంపీడీవో బాల శంకర్, మండల వ్యవసాయ అధికారి ఖాన్, మరియు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్లోకి వద్దు.. ప్రజాశాంతి పార్టీలోకి రండి

ఉప ముఖ్యమంత్రిని చేస్తా..
మాజీ ఎంపీ పొంగులేటికి కేఏ పాల్ ఆఫర్
ఖమ్మంలో పార్టీ కార్యాలయం ప్రారంభం

ఖమ్మం, జూన్ 4 (మనం బ్యూరో): కాంగ్రెస్లోకి వద్దు...ప్రజాశాంతి పార్టీలోకి రండి. రాబోయే ఎన్నికల్లో నేను సిఎం అవుతా. నిన్ను ఉప ముఖ్యమంత్రిని చేస్తాఅంటూ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కేఏ పాల్ ఆఫర్ ప్రకటించారు. దేశంలో కాంగ్రెస్ 4 సీట్లు గెలిచే పరిస్థితిలో లేదని అన్ని రాష్ట్రాల లో బలం తగ్గిందని, కర్ణాటకలో క్రైస్తవులు మద్దతుతో గెలిచిందని అన్నారు. ఖమ్మంలోని ప్రభాత్ టాకీస్ సమీపంలో ప్రజా శాంతి పార్టీ కార్యాలయాన్ని కేఏ పాల్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంత పార్టీ పెడితే పొంగులేటి నష్టపోతారు. లక్ష కోట్లు ఉన్న గాలి జనార్దన్ రెడ్డి ఒక్క సీటుకే పరిమితమయ్యారు. అలాగే దేశంలో కాంగ్రెస్ 50 యేళ్లు అయిన అధికారంలోకి రాదని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే అప్పులు తీరుస్తానని, ఉచిత విద్య అందిస్తానని, రైతు బంధు 10 వేలు ఇస్తామని, వితంతువు లకు 4 వేల ఇస్తామని తెలిపారు. చంద్రబాబుకు దూరంగా జూనియర్ ఎన్టిఆర్ ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో పగడాల కిషోర్ నాయుడు, శీలం గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతో బీజేపీ పొత్తు ఊహాగానాలే

(మొదటిపేజీ తరువాయి)

మోదీ, అమిత్షాలను కలిశారు కదా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షాలను, ప్రజలను కలవకుండా సీఎం కేసీఆర్ మాదిరిగా.. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టే పార్టీ బీజేపీ కాదని స్పష్టం చేశారు. ఊహాగానాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని సంజయ్ పేర్కొన్నారు. మరోవైపు టీడీపీతో బీజేపీ మళ్లీ జట్టు కట్టే సూచనలు కనిపిస్తున్నాయి. చంద్రబాబు శనివారం రాత్రి అమిత్షాను కలిశారు. దాదాపు గంటకు పైగా ఆయనతో కీలక సమాలోచనలు జరిపారు. జేపీ నడ్డా కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. వీరి మధ్య చర్చలు అత్యంత సుహృద్భావ వాతావరణంలో జరిగాయని తెలుస్తోంది. అయితే ఇవి ప్రాథమిక చర్చలు మాత్రమేనని, భవిష్యత్తులో మరింత నిర్మాణాత్మకంగా జరుగుతాయని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. కాగా, కర్ణాటక ఎన్నికల్లో ఓటమితో.. తెలంగాణలో కూడా బీజేపీ గట్టి పోటీ ఇవ్వడం కష్టమని ఆపార్టీలో చేరిన నేతలే భావిస్తున్నారు.

మహిళల భద్రత బాధ్యత సీఎం కేసీఆర్దే

(మొదటిపేజీ తరువాయి)

తాటీస్తామన్న సందేశాన్ని ఇచ్చి దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని చెప్పారు. తెలంగాణను స్ఫూర్తిగా తీసుకొని 18 రాష్ట్రాలు షీ టీమ్స్ను ఏర్పాటు చేశాయన్నారు. తెలంగాణ ఏర్పడితే నక్సలైట్ల రాజ్యం, రౌడీ రాజ్యం అవుతుందని, మతకల్లోలాలు జరుగుతాయని కొందరు అవహేళనగా మాట్లాడిన మాటలు పటాపంచలయ్యాయని స్పష్టం చేశారు. గత తొమ్మిదేళ్లలో ఒక్క రోజు కూడా కర్ఫ్యూ లేదని, ఒక్క మతకల్లోలం జరగలేదని వివరించారు. పోలీసులు అద్భుతమైన భద్రత అందిస్తున్న కారణంగా ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు వరదలాగా వస్తున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా అర్ధరాత్రి 12 గంటలకు ఆడపిల్లలు ధైర్యంగా రోడ్లపై నడిచివెళ్లే పరిస్థితి ఉందని, మఖ్యంగా హైదరాబాద్ 100 నెంబర్కు ఫోన్ చేస్తే 7 నిమిషాల్లో పోలీసులు వస్తారని, గ్రామీణ ప్రాంతాల్లో 14వ నిమిషంలో పోలీసులు బాధితుల వద్దకు చేరుతున్నారని వివరించారు. ఇన్ని విజయాలు సాధిస్తున్న పోలీసులకు ప్రజానీకం తరపున కవిత అభినందనలు తెలిపారు.

రాబోయే 4 రోజులు వర్షాలు..

హైదరాబాద్, జూన్ 4 (మనం న్యూస్) : ఎండ, వేడిగాలులతో సతమతం అవుతున్న రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లటి కబురు చెప్పింది. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముం దని వెల్లడించింది. ఆదివారం, సోమవారం రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతా యని హెచ్చరించింది. దీంతో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మిగిలిన చోట్ల అక్కడక్కడ చిరు జల్లులు కురుస్తాయని వెల్లడించింది. ఇక రాబోయే ఏడు రోజులు రాష్ట్రమంతటా గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు 42 నుంచి 44 డిగ్రీల సెంటీ గ్రేడ్ వరకు స్థిరంగా నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలకు అడ్డుకట్ట

- ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువత
- మిరుదొడ్డి ఎస్ఐ శ్రీధర్ గౌడ్

మిరుదొడ్డి, జూన్ 4, మనం న్యూస్ ః ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలను అరికట్టడం జరిగిందని మిరుదొడ్డి ఎస్ఐ శ్రీధర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్ష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరిన్ని సేవలందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గతంలో పోలీస్ స్టేషన్‌కు రావడానికి ప్రజలు భయపడే వారని, నేడు నిర్భయంగా బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావడం జరుగుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలలో మమేకం కావడానికి ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జల సాయిలు, ఆత్మకమిటీ ఛైర్మన్ భాస్కరాచారి,ఏఎంసి ఛైర్మన్ వల్లాల సత్యనారాయణ, వైస్ ఎంపిపి పోలీస్ రాజులు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు తుమ్మల బాల్‌రాజు, బిఆర్ఎస్ నాయకులు లింగం, అంజిరెడ్డి, నర్సింలుతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజల మనిషి మంత్రి హరీష్‌రావు

- మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, జూన్ 04, మనం న్యూస్ః ప్రజల కోసం అనుక్షణం పరితపిస్తూ శ్రమిస్తున్న ప్రజా నాయకుడు రాష్ట్ర ఆర్థిక , వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కొనియాడారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కో ఆప్షన్ సభ్యులు ఎండి. కలీమొద్దీన్‌తో కలిసి ఆదివారం మంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భఃగా ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో నేడు తెలంగాణ అభివృద్ధిలో మంత్రి హరీష్‌రావు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. నేడు ప్రాజెక్టుల నిర్మాణంలో, చెరువులు, కుంటల పునరుద్ధరణలో , ఐద్య ఆరోగ్య శాఖను ప్రజల వద్దకు తీసుకువెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో హరీష్‌రావు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.

ముదిరాజ్ భవన శంకుస్థాపనకు పెద్ద ఎత్తున తరలి రావాలి

మిరుదొడ్డి, జూన్ 04, మనం న్యూస్ః నేడు మెదక్‌లో జరిగే ముదిరాజ్ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముదిరాజ్ సంఘ సభ్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలని మిరుదొడ్డి మండల ముదిరాజ్ సభ్యులు కోరారు. ఆదివారం విలేకర్లతో వారు మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ సాయంత్రం 5 గంటలకు మెదక్ పట్టణంలో జరిగే ముదిరాజ్ భవన నిర్మాన శంకుస్థాపనకు మంత్రి హరీష్‌రావు, శాసన మండలి ఉప సభాపతి బండ ప్రకాష్, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హాజరు కావడం జరుగుతుందన్నారు. ముదిరాజ్ సంఘ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్‌లు ఐల విద్యాసాగర్, కనకయ్య, తుమ్మల బాల్‌రాజు, తుమ్మల ప్రశాంత్, గొట్టం బైరయ్య, కంది బాబు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి వైస్ ఎంపిపి శ్రీకాంత్‌రెడ్డి పరామర్శ

తొగుట, జూన్ 04, మనం న్యూస్ః తొగుట మండల పరిధిలోని కాన్గల్ గ్రామంలో గత రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన బత్తుల సిద్ధయ్య కుటుంబాన్ని తొగుట వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ దోమ్మల కొమురయ్యలు ఆదివారం పరామర్శించారు. మృతుడు బత్తుల సిద్ధయ్య మరణించడం చాలా బాధాకరమన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నామన్నారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామన్నారు. పరామర్శించిన వారిలో కాన్గల్ గ్రామ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు లింగుపల్లి బాల్‌రాజు, నాయకులు మరుపల్లి రమేష్ గౌడ్, కర్ణాకర్, మహిపాల్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మెడికల్ స్టాఫ్ పాత్ర కీలకం

- మెడికల్ షాప్ అసోసియేషన్‌కు నా పూర్తి సహకారం అందిస్తా
- మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక టౌన్, జూన్ 04, మనం న్యూస్ః ప్రజల ప్రాణాలు కాపాడడంలో వైద్యుల పాత్ర ఎంత ఉందో అదేవిధంగా మెడికల్ స్టాఫ్ పాత్ర కూడా అంతే ఉంటుందని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రోజున దుబ్బాకలో మండల మెడికల్ స్టాఫ్ అసోసియేషన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాల సమయంలో ప్రజలు ప్రాణాలు కాపాడడంలో మెడికల్ షాపుల పాత్ర ఎంతో ఉందని, 24 గంటలు కూడా ప్రజల ప్రాణాల కోసం సేవ చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తుందని, 33 వైద్య కళాశాలలను ఒకేసారి ఏర్పాటు చేసిన ఘనత తెరాస ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పేద ప్రజల వైద్యం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. దుబ్బాక మెడికల్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరోనా కష్టకాలంలో కరోనా సోకిన వ్యక్తులకు ఉచిత భోజన సదుపాయాన్ని అందించి వారి ఔదార్యాన్ని చాటుకోవడం గొప్ప విషయమన్నారు. సామాజికంగా కూడా ఎంతో మందిని ఈ అసోసియే

షన్ ఆద్వర్యంలో ఆదుకోవడం అభినందనీయమన్నారు. భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని, వారికి ఎలాంటి అవసరం ఉన్నా ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ,మండల అధ్యక్షులు వడ్లకొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బింగి ప్రభాకర్, ముకుందం, స్వామిగౌడ్, రాజు, మహేందర్, కర్ణాకర్, నవీన్‌కుమార్, అబ్బుల కిషన్, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

బడాబాబులు ఎస్సీ కార్పోరేషన్ లోన్ తీసుకోవడం సరికాదు

- కార్పోరేషన్ రుణాలు అర్హులైన నిరుపేదలకే అందించాలి
- బీజేపి నాయకుల డిమాండ్

మిరుదొడ్డి, జూన్ 04, మనం న్యూస్ః బడా బాబులు ఎస్సీ కార్పోరేషన్ లోన్ తీసుకోవడం సరికాదని బీజేపి మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఎలుముల దేవరాజు, జిల్లా నాయకులు మొగుల్ల మల్లేశం అన్నారు. ఆదివారం బీజేపి నాయకులతో కలిసి మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సతీమణి, భూంపల్లి సతీమణి బక్కి భాగ్యలక్ష్మికి రూ.6 లక్షల ఎస్సీ కార్పోరేషన్ లోన్ మంజూరు చేయడం సమంజసం కాదన్నారు. నిరుపేద దళితులకు అందాల్సిన ఎస్సీ కార్పోరేషన్ రుణాలు బడా బాబులకు అందుతున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎస్సీ కార్పోరేషన్ లోన్ వెనక్కి తీసుకొని అర్హులైన నిరుపేద దళిత కుటుంబాలకు అందించాలన్నారు. లేనిపక్షంలో బీజేపి ఆధ్వ ర్యంలో ఎస్సీ కార్పోరేష న్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మం చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపి నాయకులు భూపాల్‌రెడ్డి, రాములు, సదానందరెడ్డి, మహేష్, రాములు, కుమార్, నారాయణరెడ్డి, రాంరెడ్డితోపాటు తదితరులు ఉన్నారు.

కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో సురక్ష దివస్

కొండపాక, జూన్ 04, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పుష్పరాజ్ ఆధ్వర్యంలో సురక్ష దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు హాజరై మాట్లాడారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో ప్రజలకు పోలీస్ శాఖ మరింత దగ్గరైందన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాలనలో ఆంతిభద్రతలు అదుపులో ఉన్నాయని, గ్రామాల్లో ఎలాంటి సమస్య లేకుండా పోలీ సులు కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐతోపాటు పలువురు పోలీసులను నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమం లో డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిఎస్ రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ కోల సద్గుణ రవిందర్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సాయిబాబా, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు మాధురి, సర్పంచ్‌లు కిరణ్‌కుమార్, రమేష్, రుషి, ఐలయ్య, రవిందర్, శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ అమరేందర్, డైరెక్టర్ సురేందర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జిని ఢీ కొట్టిన బైక్... వ్యక్తి మృతి

తొగుట, జూన్ 04, మనం న్యూస్ : తండ్రి కొడుకులు బైక్‌పై వెళ్తుండగా బైక్ అదుపుతప్పి బ్రిడ్జికి ఢీ కొనగా వ్యక్తి మృతి చెందాడని తొగుట ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం రాయపోల్ మండలం తిమ్మక్కపల్లి గ్రామానికి చెందిన కొండాపరం రవి, అతని తండ్రి రామయ్యలు తమ ద్విచక్ర వాహనంపై తొగుట మండలం పెద్దమాసంపల్లి గ్రామంలో జరుగుతున్న ఫంక్షన్‌కు వెళ్తున్నారు. తొగుట గ్రామ శివారులోని బ్రిడ్జి దగ్గర అదుపుతప్పి బ్రిడ్జికి ఢీ కొట్టగా తీవ్ర గాయాలపాలైన రామయ్యను చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రామయ్య మృతి చెందినట్లు, రోడ్డు ప్రమాద సంఘటన విషయమై రామయ్య మనుమడు నాగార్జున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

నేపాల్ అంతర్జాతీయ పోటీలో రాణించిన విష్ణుప్రియ

- అండర్ - 13 విభాగంలో విష్ణుప్రియకు కాంస్యపతకం
- హర్షం వ్యక్తం చేసిన స్థానికులు

మిరుదొడ్డి, జూన్ 04, మనం న్యూస్ : ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ అండర్ - 13 క్యాటగిరీ నేపాల్‌లో జరిగిలో జరిగిన ఛాంపి యన్‌షిప్‌లో సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ మిరుదొడ్డి మండల కాసులాబాద్ గ్రామానికి చెప్యాల రచన రవిందర్‌ల కూతురు విష్ణుప్రియ మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకా న్ని సాధించింది. విష్ణుప్రియ హైదరాబా ద్‌లోని పల్లవి మోడల్ స్కూల్‌లో ఏడవ తరగతి చదువుతోంది. అండర్ 13 కరాటే ఛాంపియన్‌షిప్‌లో కాసులాబాద్‌కు చెంది న విష్ణుప్రియ కాంస్య పతకం అందు కోవడంతో మిరుదొడ్డి మండల ప్రజాప్రతినిధులు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. ఇంత చిన్న వయసులో ఇలాంటి విజయం అంతర్జాతీయ స్థాయిలో సాధించం గర్వకారణంగా ఉందని మండల యువకులు అన్నారు. భవిష్యత్తులో విష్ణుప్రియ మరిన్ని ఉన్నత శిఖరాలు అధి రోహించాలని కోరారు.

ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

దమ్మపేట, జూన్ 4(మనం న్యూస్) : దమ్మపేట మండలం దుర్గం గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు 3తరగతి నుండి 9వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, 10వ తరగతి తెలుగు మీడియం అడ్మిషన్లు ప్రారంభించినట్లు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు ఉచిత దుస్తులు, భోజనం, డిజిటల్ ఎడ్యుకేషన్, ఉచిత విద్యను అందించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలియజేశారు.

తెలంగాణ ఏర్పాటయ్యాక పోలీస్ వ్యవస్థలో సంస్కరణలు

- తొగుట సిఐ కమలాకర్

తొగుట, జూన్ 04, మనం న్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీస్ వ్యవస్థలో సంస్కరణలు అయ్యాయని తొగుట సిఐ బి. కమలాకర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సురక్ష దినోత్సవం సందర్భంగా తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ కరుణాకర్‌రెడ్డితో కలిసి సిఐ కమలాకర్ ఆధ్వర్యంలో మండల ప్రజా ప్రతినిధులతో సురక్ష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సై మాట్లాడుతూ శాంతిభద్రతల రక్షణకు, ప్రజలకు అతి తక్కువ సమయంలో చేరుకునేందుకు ప్రభుత్వం అధునాతన వాహనాలు సమకూర్చడమే కాకుండా డయల్ 100 పాత్ర ఎంతో కీలకంగా ఉందన్నారు. 2018, 2020 సంవత్సరంలో పోలీస్ రిక్రూట్‌మెంట్ ద్వారా అనేక పోలీస్ ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని, మహిళల కోసం పోలీస్ వ్యవస్థలో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడంతోపాటు మహిళల రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం పోలీస్‌శాఖ వారిచే షీ టీమ్స్ ఏర్పాటు చేసిందన్నారు. అదేవిధంగా నూతన పోలీస్ స్టేన్లు నెలకొల్పి ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో భాగంగా గంజాయి, పేకాట తదితర చట్ట వ్యతిరేక కార్యక్రమాల మీద కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళల కోసం భరోసా, స్నేహిత వంటి సంస్థల ద్వారా వారికి కౌన్సిలర్ సెంటర్లు ఏర్పాటు చేవారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

త్వరలోనే అందుబాటులోకి ఐటిఐ కళాశాల

- పనులు పరిశీలించిన ఎంపి కొత్త ప్రభాకర్

దుబ్బాక, జూన్ 04, మనం న్యూస్ : దుబ్బాక పట్టణంలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న ఐటిఐ కళాశాలను త్వరలోనే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సుమారు రూ. 4 కోట్లతో నిర్మిస్తున్న ఐటిఐ కళాశాల నిర్మాణ పనులను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ కళాశాల నిర్మాణం ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉండడంతో సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు త్వరగా జరిగేలా చూడాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ మేరకు మరో మూడు నాలుగు నెలల్లో పనులు పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరం పూర్తి హంగులతో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని వారు తెలిపారు. దుబ్బాక ప్రాంత ప్రజలకు మెరుగైన ఐటిఐ విద్యను అందించడానికి ఈ కళాశాల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆస యాదగిరి, కో ఆప్షన్ మెంబర్ ఆస స్వామి, రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి, బక్కి వెంకటయ్య, చింతల కృష్ణ, గన్నె భూంరెడ్డి, తునికి సురేష్, ఎంగారి రాజిరెడ్డి, పిట్ల స్వామి తదితరులు ఉన్నారు.

మంత్రి హరీష్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపిపి

మిరుదొడ్డి, జూన్ 04, మనం న్యూస్ : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు జన్మదినం సందర్భంగా మిరుదొడ్డి మండల మాజీ ఎంపిపి పంజాల కవిత శ్రీనివాస్ గౌడ్ హైదరాబాద్‌లో మంత్రి హరీష్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని కోరడం జరిగిందన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో

ప్రభుత్వం హడావుడి

- రైతుల పేరు చెప్పి మహిళా సంఘాలతో మీటింగ్.
- రైతుల బాధలు ఎక్కడికక్కడే పట్టించుకునే వాడే కరువు

చెన్నారావుపేట, జూన్ 4, మనం న్యూస్ : చెన్నారావుపేట మండల కేంద్రంతో పాటు అన్నీ గ్రామలలో రైతులు అధిక సంఖ్యలో వరి సాగును.. మరియు మెట్ట పొలాల్లో అధిక భాగాన్ని మొక్కజొన్న సాగు చేశారు. వేళల్లో అప్పులు తెచ్చి పంట సాగు చేస్తే ఆ వర్షుడు తనదైన బీభత్సాన్ని సష్టించాడు అప్పుడు రైతు కన్నీరు మున్నీరయ్యాడు అది కాస్త తగ్గి ముందు కోయాల్సిన పొలాలు వెనక్కి కోసి ఎకరాకి 30 క్వింటాలు దిగుబడి

రావలసిన వడ్లు పది క్వింటాళ్ల వరకే దిగుబడి వచ్చింది. ఈ సంవత్సరం పోతే వచ్చే సంవత్సరం పోతుందా అనే ధైర్యంతో రైతులు వాటిని కోసి కుప్ప ఊర్చి బస్తాలకెత్తితే సగానికి పైగా ప్రభుత్వం కొనుగోలు చేసిందే లేదు.. ఇదిలా ఉంటే మొక్కజొన్న దిగుబడి కూడా ఎకరాకు 25 కింటాలు రావాల్సింది ఐదు నుంచి 10కింటలే పంట చేతికొచ్చింది ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేసి రైతుల దగ్గర మొక్కజొన్న ఎలా ఉన్నా మేమే కొంటామని భరోసాలు బాకా ఊదింది కొనుగోలు కేంద్రాల ఓపెనింగ్ మాత్రం అట్టహాసంగా ఎమ్మెల్యే,

ఎంపీపీలు,జడ్పిటిసిల చేతుల మీదుగా ఓపెనింగ్ జరిగింది కానీ రైతుల కాడికి వచ్చే వరకు ఒక గింజ కొన్న పాపన పోలేదు రైతులు ఆవేదన చెందుతున్నారు ఇదే ఆధునుగా భావించిన దళారులు 1600 నుంచి 1720 వరకు రైతుల దగ్గర కొనుగోలు చేశారు. ఓ పక్క దిగుబడి లేక వర్షాలతో తల్లడిల్లిపోయిన రైతు ప్రభుత్వం తన వద్ద వడ్లు జొన్నలు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్న కొనుగోలు చేసి తీరుతామని మాయ మాటలు చెప్పారని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇలాంటి సమయంలో జూన్ 2 నుండి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలపేరుతో అట్టహాసంగా ఉత్సాహాలు జరుపుతుందని అయితే రైతులుమాత్రం ఆవేదనతో ఉన్నారని జూన్ మూడో తారీకు నాడు రైతుల పేరిట నిర్వహించిన సభలకు రైతులు కాకుండా మహిళా సంఘాల జనాలతో ఉత్సవాలు తూతూ మంత్రంగా జరిపి వదిలేసారని ఇప్పటికైనా రైతుల దగ్గర ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి త్వరత్వరన లారీలు పెట్టి ఉన్నటువంటి ధాన్యాన్ని తరలించి రైతుల ఖాతాల్లో డబ్బులు వేయాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు..

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ముఖ్యమైన సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి

- బత్తిని సుదర్శన్ గౌడ్, సెంట్రల్ కోర్ కమిటీ మెంబర్, వైద్య ఆరోగ్య సంఘాల ఐక్యవేదిక హైదరాబాద్

వరంగల్, జూన్ 4, మనం న్యూస్ : ముఖ్య మంత్రి కలలు కన్న బంగారు తెలంగాణ లక్ష్యము నెరవేర్చుటలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర చాలా కీలకం. ముఖ్య మంత్రి పలు సంద ర్భాలలో కూడా ఉద్యోగులను పొగుడుచూ ఉద్యోగుల ఫ్రెండ్లి ప్రభుత్వం అని చెప్పినారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం లో ముఖ్యమైన సమస్యలు పరిష్కారం కాక పోవడం వల్ల ఉద్యోగులు చాలా మనోవేదన తో తీవ్ర నిరాశ, నిస్పహతో ఉన్నారు. ఇప్పటి కైనా ముఖ్య మంత్రి ఉద్యోగుల సమస్యల మీద ద్రుష్టి సారించి ఈ క్రింది ముఖ్యమైన డిమాండ్ల ను సానుకూలంగా పరిశీలించి ఉద్యోగులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామన్నారు.

ముఖ్యమైన డిమాండ్స్ :

తెలంగాణ రాష్ట్ర రెండవ పిఆర్‌సీ కమిటీ ని తక్షణమే వేసి జూలై ఫస్ట్, 2023 నుండి ఫిట్ మెంట్ ఇవ్వాలి.

బకాయి ఉన్న మూడు డిఏ లను వెంటనే విడుదల చేయాలి.

ప్రతి నెల మొదటి తేదీన ఉద్యోగుల జీతాలు చెల్లించాలి.

ముఖ్య మంత్రి గతంలో పలు సందర్భాలలో మాట ఇచ్చిన ప్రకారం అన్ని క్యాడర్స్ కాంట్రాక్ట్, ఔటౌసోర్సింగ్ ఉద్యోగులందర్నీ రెగ్యులర్ చేయాలి.

అన్ని డిపార్ట్మెంట్లలోని ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి.

పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలి.

ఉద్యోగులకు అన్ని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించుటకు ఆదేశాలు ఇవ్వాలి.

పై సమస్యలన్నింటిని సానుకూలంగా, సహదయంతో పరిశీలించి ఉద్యోగులకు మేలు చేయాలని బత్తిని సుదర్శన్ గౌడ్, సెంట్రల్ కోర్ కమిటీ మెంబర్, వైద్య ఆరోగ్య సంఘాల ఐక్యవేదిక హైదరాబాద్ ముఖ్యమంత్రిని వేడుకొనుచున్నామన్నారు.

మహిళలకు భద్రత కల్పించిన కేసీఆర్

- ఎస్సై ప్రవీణ్

లింగాలఘణపురం, జూన్ 4, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నటువంటి విషయంపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేక భద్రత కల్పించటం జరుగుతుంది అని ఎస్సై ప్రవీణ్ అన్నారు. మండలంలోని నెల్లుట్ల, నవాబుపేట, బండ్లగూడెం, లింగాల ఘనపురం తోపాటు అన్ని గ్రామాలలో సురక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సురక్ష దినోత్సవం పురస్కరించుకొని నెల్లుట్ల గ్రామంలో ఎస్సై ప్రవీణ్ సమావేశంలో మాట్లాడారు. అనంతరం ముఖ్యఅతిథిగా ఎంపీపీ చిట్ల, జయశ్రీ ఉపేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వాల కంటే పోలీసులంటే భయభ్రాంతులకు గురిచేస్తూ తెలంగాణ సాధించుకున్న తర్వాత కెసిఆర్ ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను ప్రవేశపెట్టి పోలీసులు ప్రజలలో మమేకమై ఉంటారన్నారు. పోలీసుల పట్ల ప్రజల పట్ల మర్యాదను పెంచుకొని ఫ్రెండ్లీ పోలీస్ గా ఉండాలన్నారు. పోలీస్ స్టేషకొకొచ్చే బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళలకు కెసిఆర్ ప్రత్యేక దౌను ఏర్పాటు చేసిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్ల స్వరూప రాణి, భూపాల్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ ఫణి కిషోర్, ఎంపీడీవో మల్లికార్జున్, ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పర్యావరణ దినోత్సవం

- పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ అనితా రెడ్డి

బాలసముద్రం, జూన్ 4, మనం న్యూస్ : అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్, సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి పర్యా వరణ పరిరక్షణ గురించి మాట్లాడుతూ పర్యావరణను కాపా డడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణను కాపాడు కోకపోతే రానున్న కాలంలో జీవించడం కష్టం అని మన బాధ్యత తప్పితే కోరి కష్టాలు తెచ్చుకోవడమేనని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు మా వంతుగా గత కొన్ని సంవత్సరా లుగా కొన్ని వేల మొక్కలు నాటి కాపాడుతు న్నామని మా ఇంటి ఆవరణలో 500 వందల మొక్కలు పెంచుతున్నామని, ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై విరివిగా అవగాహన కార్య క్రమాలు చేపడుతున్నామని, పశుపక్షాదులను కాపాడే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. మన జీవన విధానాలతో పర్యావరణం కాలుష్యమవడం, ప్లాస్టిక్ వినియో గము, చెట్లను నరకడం వలన అధిక ఉష్ణోగ్రతలు నమోదు, ఆధునిక యంత్రాల వినియోగం పెరగడం, నియంత్రణ లేకపోవడం, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు అధికంగా వాడటం తద్వా రా భూగోళం వేడెక్కి జీవ రాశులకు పెద్ద ముప్పు వాటిల్లు తోంది. ప్రతి ఒక్కరూ చెట్లను, వివిధ జీవ జాతులను పరిరక్షించాలి, ప్లాస్టిక్, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు తక్కువగా వాడి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉంది. ప్రతి పౌరుడు భూతాపాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలి. ప్రతి పౌరుడు జంతువుల్ని, వక్ష జాలాన్ని పరిరక్షించుకోవాలి, సేంద్రియ ఎరువుల వినియోగం పెంచి ప్రకతి వ్యవసాయ పద్ధతులు విరివిగా అవలంభించాలి. అంతరించే ప్రమాదం ఉన్న జీవ జాతులను పునః ప్రతిష్ట చేసి రక్షించాలి. విద్యార్థులు, యువత, ప్రజల్లో అవగాహన కలిగించాలి జీవులని మనం రక్షిస్తేనే జీవ వైవిధ్యం మనల్ని రక్షిస్తుంది. సకల ప్రాణకోటి మనుగడ నిరంతరాయంగా సాగుతుందని పర్యావరణ పరిరక్షణ పై కార్యక్రమాలు ఒక్క రోజు నిర్వహించడం కాదని ప్రభుత్వం నిత్యము నిర్వహిం చాలని దానికి ప్రజలు సహకారం అందించాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.

శాంతిభద్రతల పరిరక్షనే లక్ష్యంగా పోలీసులు

రాయపర్తి, జూన్ 4, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం సురక్ష దినోత్సవం వేడుకలు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాలు మేరకు రాయపర్తి బస్సు స్టాండ్ ఆవరణలో సురక్ష దినోత్సవం వేడుకలలో భాగంగా రాయపర్తి పోలీస్ వారు సమావేశం ఏర్పాటు చేసి గత పది సంవత్సరలలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోలీస్ శాఖ లో జరిగిన అభివద్ధి, సాంకేతిక అభివద్ధి తదితర అంశాల పై చర్చ జరిపి, ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, రాయపర్తి ఎస్ఐ బండారి రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్, ఎంపీటీసి ఐత రామ్ చందర్, మాజీ నాగపూరి రాంబాబు, ఐత కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

వీవోఏలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

వరంగల్, జూన్ 4, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హాసన్‌పర్తి, ఐనవోలు, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలకు చెందిన వీవోఏలకు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జెడ్పీ కో ఆప్షన్ ఉస్మాన్ అలి, ఎంపిపిలు మధుమతి, కమల, అప్పారావు, జెడ్పీటీసీ సునీత, వైస్ ఎంపిపి రత్నాకర్, రైతు బందు కో ఆర్డినేటర్లు విజయ్, శ్రీనివాస్, సమ్మయ్య, ఎంపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

మువత కోసం కాంగ్రెస్

వరంగల్ టౌన్, జూన్ 4, మనం న్యూస్ : వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రత్న గ్రాండ్ టెల్ లో యువత కోసం కాంగ్రెస్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి మన అందరి అభిమాన నాయకులు కొండా మురళీధర్ రావు కొండా సుస్మిత పటేల్, (చిట్టక్క) పాల్గొన్నారు. మొదటగా వరంగల్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కొండా సుష్మిత పటేల్ చిట్టక్క కి స్వాగతం పలికి రత్న గ్రాండ్ టెల్ వరకు బైక్ ర్యాలీతో వెళ్లడం జరిగింది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిజెపి పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కొండా సుష్మిత పటేల్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సమావేశంలో కొండ సుస్మిత పటేల్ (చిట్టక్క), కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ తూర్పులో చిట్టక్క గ్రూప్ కొండా సురేఖ గెలుపుకి పనిచేస్తుంది తోట పవన్ నా తమ్ముడు ఇక్కడ ఉన్న ప్రతి యువత నా తమ్ముడు తమ్ముళ్లకు స్వీట్ వర్కింగ్ ఇచ్చిన మీరు మా దగ్గరికి వచ్చారు మీకు మీ ప్రేమకి సలాం, మిమ్మల్ని ఎవరైన ఏమైనా ఇబ్బంది పెడితే నేను పోలీస్ స్టేషన్ ముందు వచ్చి ధర్నా చేస్తా ఇవ్వాలనుంచి చూస్తా మీకు ఏమైనా జరిగినా, ఎవరైనా ఇబ్బంది పెట్టినా కొండా మురళి చూసుకుంటారు. ఇవాల్టి నుంచి పులి బైటకి వచ్చింది ఎవరు భయపడాల్సిన అవసరం లేదు మళ్ళీ మీరు కొండా సురేఖ చేతు గుర్తుకి ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత మీదే, అభివద్ధి కావాలంటే కాంగ్రెస్ ని గెలిపించండి యూవత బయపడకండి ఇక్కడ అర్జున్ రెడ్డి ఉన్నాడు ఆరు నెలల్లో కొండా సురేఖ ఎమ్మెల్యే అవుతారు, అప్పుడు తూర్పు నియోజకవర్గంలో భూకబ్జాలు దందాలు చేసేవారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది మీకు డివిజన్లో ఎక్కడైనా సమస్యలు ఉంటే ఎవరైనా ఇబ్బంది పెడితే మీరు మొదటగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి కంప్లైంట్లు ఇవ్వండి మీకు ఐడి కార్డులు ఇస్తాను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీ స్థలాల్లో ఇల్లు కట్టించి పేదలకు ఇవ్వడం జరుగుతుంది ఏ వెధవ మిమ్మల్ని బయపెట్టడు. మీకు మేము అండగా ఉన్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అన్ని డివిజన్ల అధ్యక్షులు, యువ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నడికూడలో సురక్షా దినోత్సవం

నడికూడ, జూన్ 4, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజు నడికూడ మండల కేంద్రంలో పరకాల పోలీసుల ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా పరకాల ఏసిపి జూపల్లి శివరామయ్య, సీఐ పుల్యాల కిషన్, ఎస్సై తూముల ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నది పెరుగుతున్న జనాభా నేరాలు సైబర్ క్రైమ్ వంటి సాంకేతికతో ముడిపడి ఉన్న నేరాల వంటి సవాళ్ళను ఎదుర్కునేందుకు పోలీస్ శాఖ సర్వసన్నద్ధమై ఉందని మహిళల భద్రత విషయంలోనూ రె శాఖ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, జడ్పీటీసీ కోడెపాక సుమలత కర్ణాకర్, బిఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి

చంద్రమౌళి, గ్రామ ప్రధాన కార్యదర్శి రావుల కిషన్, ఫీల్డ్ అసిస్టెంట్ నీరటి రాములు, వార్డు సభ్యులు దుప్పటి మొగిలి, గ్రామ పోలీస్ అధికారి నరేందర్, కాకతీయ ఆటో యూనియన్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోమిడిలో కట్ట మైసమ్మ 10వ వార్షికోత్సవం

కాజీపేట, జూన్ 4, మనం న్యూస్ : కాజీపేట పట్టణంలోని 62 వ డివిజన్ సోమిడీలో కట్ట మైసమ్మ దేవాలయం 10 వ వార్షికోత్సవంలో భాగంగా కట్టమైసమ్మ తల్లికి పూజా కార్యక్రమం స్థానిక కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ జక్కుల దంపతులు అమ్మవారిని డివిజన్ ప్రజలు అనేక రంగాల్లో అభివద్ధి చెందాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సుంచు చంద్రయ్య, సుంచు శ్రీహరి, సుంచు నరసయ్య, నకిన బోయిన లక్ష్మీనారాయణ, సుంచు రామ్మూర్తి, రావుల గురుమూర్తి, బొంద్యాల్, శంకర్, రోహిత్ మింటూ, మహిళలు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎండి ఎస్సై, సిబ్బందికి ప్రశంసాపత్రాలు

తిమ్మాపూర్, జూన్ 4 (మనం న్యూస్) : సమర్ధవంతమైన సేవలందించిన ఎల్ఎండి ఎస్సై ఎస్.ప్రమోద్ రెడ్డితో పాటు సిబ్బం దికి రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసాపత్రాలను అందించింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ కమిషన రేట్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై ప్రమోద్ రెడ్డితో పాటు ఏఎస్ఐ నజీముద్దీన్, హెడ్ కానిస్టేబుళ్లు లింగారెడ్డి, శంకర్, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, కానిస్టేబుళ్లు రాజ్ కుమార్, శ్రీనివాస్‌లు మంత్రి గంగుల కమలాకర్, సిపి సుబ్బా రాయుడు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కౌశిక్‌రెడ్డి

వీణవంక, జూన్ 4(మనం న్యూస్) : మండలకేంద్రంలో దాదాపు 30 కోట్ల రూపాయల నిధులతో ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీణవంక గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, త్వరలో నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా వెంట ఉండి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. కెసీఆర్ ప్రభుత్వంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్లను నిర్మించుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, సర్పంచులు నీలకుమారస్వామి, గంగాడి సౌజన్య తిరుపతిరెడ్డి, బం డారి ముత్తయ్య, నర్సయ్య, ఉపసర్పంచ్ భానుచందర్, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లతతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బైరాన్‌పల్లి చిత్ర గీతాన్ని విడుదల చేసిన మంత్రి గంగుల

కరీంనగర్, జూన్ 4 (మనం న్యూస్) : శ్రీ నారసింహ చిత్రాల య బ్యానర్‌పై వెంకట్ కాచర్ల దర్శకత్వంలో నరేష్ వర్మ నిర్మించిన బైరాన్‌పల్లి చిత్రంలోని గీతాన్ని మంత్రి గంగుల కమలాకర్ ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సినీ పరిశ్రమలో తెలంగాణ కళాకారులు సత్తా చాటుతున్నారన్నారు. తెలంగాణలో అద్భుతమైన ప్రతిభ గల కళాకారులున్నారని, వారందరినీ తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుం దని తెలిపారు. తెలంగాణ కళాకారులతో తెలంగాణ ప్రాంతంలో నిర్మించిన బైరాన్ పల్లి చిత్రాన్ని సూపర్ హిట్ చేయాలని కమలాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మాత నరేష్ వర్మ, సీనియర్ జర్నలిస్టు, దర్శకులు అయిలు రమేష్, సంగీత దర్శకులు, గాయకులు పూర్ణ చంద్ర బైరి, సీనియర్ నటి ప్రభావతి, సింగర్ సాయి కీర్తన, నటులు ఆసంపల్లి శ్రీనివాస్, రాజేష్ దామెర, అశోక వెలిచాల, రమేష్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సంబరాల ఏర్పాట్లు పరిశీలన

సత్తుపల్లి టౌన్, జూన్ 4 (మనం న్యూస్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగముగా నిర్వహించే సింగరేణి సంబురా లు ఏర్పాట్లను కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ ఆదివారం పరిశీలిం చారు. సత్తుపల్లి జేవిఆర్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో సోమవారం న నిర్వహించే సింగరేణి సంబురాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిఎం జక్కం రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను వీక్షించడానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు, గవర్నమెంట్ అధికారులకు, ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, ప్రజలకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సివిల్, వర్క్ షాప్, పర్సనల్, సెక్యూరిటి, అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అదే విధంగా కార్యక్రమాలను వీక్షించే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సెక్యూరిటి విభాగం ప్రత్యేక చొరవ చూపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జక్కం రమేష్, ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటుజిఎం కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ రఘురామి రెడ్డి, ఏజిఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, డిజిఎం సివిల్ రామ కృష్ణ, జేవిఆర్ఓసి పిఓ వెంకటాచారి, వికేఓసి పిఓ శ్రీరమేశ్, ఎస్ఈ (సివిల్) మదీనా బాషా, సెక్యూరిటి ఆఫీసర్ రమణా రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీస్ భేష్

- మహిళల రక్షణ కోసం షీ టీంల ఏర్పాటు
- అత్యాధునిక వాహనాలు, మౌళిక సదుపాయాలు
- సాంకేతికతతో పోలీస్ వ్యవస్థ బలోపేతం
- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

పెద్దపల్లి, జూన్ 4(మనం ప్రతినిధి) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో అనుమానలను పటా పంచలు చేస్తూ అద్భు త ఫలితాలను తెలంగాణ పోలీసులు సాధించారని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవం నిర్వహించి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రారంభించిన పోలీసు ర్యాలీని జెడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా కలెక్టర్ సంగీత సత్య నారాయణ, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్‌లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ పరిధిలో గతంలోఉన్న పరిస్థితులకి, నేడు ఉన్న పరిస్థితులకి పొంతన లేదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అద్భుత విజయం సాధించారని ప్రశంసించారు. గతంలో నక్సలైట్ల సమస్య అధికంగా ఉండేదని, 10 మంది సామాన్యులను రక్షించడం కోసం 100 మంది నక్సలైట్లను వదిలి పెట్టాల్సిన పరిస్థితులు, దుబ్బలపాటు ప్రాంతంలో నడుచు కుంటూ వెళ్లిన పోలీసులు సైతం మరణిం చారని గుర్తు చేశారు.

ప్రజల రక్షణ కోసం పనిచేసే పోలీసు వ్యవస్థకు గత ప్రభుత్వాల నుంచి సహకారం అందలేని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిత అనంతరం శాంతి భద్రతల పరిరక్షణ మొదటి ప్రాధాన్యతగా గుర్తించిన ప్రభుత్వం పోలీసులకు వాహనాలు, మౌళిక సదుపాయాలు, వాహనాలు, ఆదునిక సాంకేతి కతను అందిస్తూ బలోపేతం చేసిందని జెడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.

జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ఆవత రణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీసుశాఖ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ సురక్షా దినోత్సవం నిర్వహించుకుం టున్నామని, ప్రజలను రక్షించే పోలీసు శాఖ, ట్రాఫిక్ పోలీస్, అగ్నిమాపక సిబ్బంది సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ అభివర్ణించారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో శాంతి భద్రతలు బీభత్సంగా ఉండేవని, అటవీ ప్రాంతాలలో ప్రయాణించడం అత్యంత ప్రమాదకరంగా ఉండేదని తెలిపారు. ప్రపంచంలో అభివృద్ధి జరగాలం టే శాంతి భద్రతలు చాలా కీలకమని, మంచి శాంతి భద్రతలు ఉంటే పెట్టుబడులు వస్తాయని, వాణిజ్య వ్యాపారాలు విస్తరించి ఆర్థిక అభి వృద్ధి జరుగుతుందని అన్నారు. డిసిపి వైభవ్ గొక్వాడ్ మాట్లాడుతూ సురక్షా దినోత్సవం సందర్భంగా ఉదయం ర్యాలీ నిర్వహించామని, జిల్లాలోని మూడు నియోజకవర్గాల కేంద్రాలలో పోలీస్‌స్టేషన్‌లలో ఓపెన్ హౌజ్ నిర్వహించడం జరుగుతున్నదని, సాయంత్రం ప్రజాప్రతి నిధులు, పోలీస్ అధికారులతో గెట్‌టు గేదర్‌ఏర్పాటు చేశామని తెలి పారు. అనంతరం జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్ర మాలు, సాధించిన ప్రగతి, ప్రజలకు అందించిన వివిధ సేవలను వివరిస్తూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్, ఏసిపి ఎడ్ల మహేష్, సిఐ ప్రదీప్, ఎస్ఐ మహేందర్ యాదవ్, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- శాంతి భద్రతల పర్యవేక్షణకు సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత
- ప్రజల ఆకాంక్షాలకు అనుగుణంగా పోలీస్ శాఖలో ఘననీయమైన మార్పులకు శ్రీకారం
- సురక్ష దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే అరూరి

వరంగల్, జూన్ 4, మనం ప్రతినిధి : ప్రజల భద్రతే ప్రధాన కర్తవ్యంగా పోలీస్ వ్యవస్థ కషి చేస్తోందని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఐనవోలు మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున ఫక్షన్ హాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవలలో భాగంగా పోలీస్ శాఖ, పోలీస్ కమిషనర్ ఏవి రంఘనాథ్ ఆధ్వర్యంలో చేపట్టిన సురక్ష దినోత్సవ కార్యక్రమాలకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా పోలీస్ వాహనాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ చేస్తున్న కషి అభినందనీయమని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గత ప్రభుత్వాలకు భిన్నంగా ఉన్నత ఆలోచనలతో ఫ్రెండ్లి పోలీసింగ్ విధానాన్ని తీసుకు వచ్చి ప్రజలకు, పోలీసులకు మధ్య స్నేహపూర్వకమైన వాతావరణాన్ని కల్పించిందని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభా, నేరాలు, సైబర్ క్రైమ్ వంటి సాంకేతికతో ముడిపడి ఉన్న నేరాల వంటి సవాళ్ళను సైతం ఎదుర్కునేందుకు తెలంగాణ ప్రభుత్వం సర్వసన్నద్ధమై ఉందని అన్నారు. మహిళల భద్రత విషయంలోనూ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తు మహిళలను వేధింపులకు గురి చేసే ఆకతాయిల భరతం పట్టేందుకు షీ టీంలను ఏర్పాటు చేసి వారికి పూర్తిస్థాయి భద్రతను అందిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ ఉద్యోగ నియామకాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ పటిష్ట నిర్ణయాల వల్ల అరాచక శక్తులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ శాంతి భద్రతల నిర్వహణలో అద్భుతంగా పని చేస్తోందని, దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో తెలంగాణ పోలీసులు ఉన్నారని తెలిపారు. దేశంలోనే అంతర్జాతీయ ప్రమాణలతో హైదరాబాద్‌లో పోలీస్ కామాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా సాంకేతికంగా పోలీసులకు సక్లిష్టమైన కేసులను సైతం పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో పోలీస్ శాఖలో అనేక సంస్క రణలు చేపట్టడం వల్లే నేడు రాష్ట్ర భద్రత అద్భుతంగా ఉందని తెలి పారు. గత 7 సంవత్సరాలలో పోలీస్ శాఖలో 28 వేల 277 ఉద్యో గాలను భర్తీ చేయడమే కాకుండా అదనంగా 17 వేల 516 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఈస్ట్ జోన్ డిసిపి కరుణాకర్, ట్రైనీ ఐపీఎస్ అంకిత్, అడిషనల్ డిసిపి సంజీవ్, మామునూర్ ఏసిపి కపాకర్, కాజీపేట ఏసిపి శ్రీనివాస్, సిఐ లు, ఎస్సై లు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ ప్రత్యేక చొరవతో దేశానికి దిక్సూచిగా తెలంగాణ పోలీసు సేవలు

- జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ

సిరిసిల్ల టౌన్, జూన్ 4 (మనం న్యూస్) : రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రత్యేక చొరవతో దేశానికి దిక్సూచిగా తెలం గాణ పోలీసు సేవలందిస్తున్నారని రాజన్న సిరిసిల్ల జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మ నాయక ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ సురక్ష దినోత్స వాన్ని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్ పర్సన్స్ జిందం కళ చక్రపాణి, రామతీర్థపు మాధవి రాజులతో కలిసి ఆమె పాల్గొన్నారు. సమావేశానుద్దేశించి అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సిఎం కెసిఆర్ పోలీసు వ్యవస్తకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. సమైఖ్య రాష్ట్రంలో పాస్ పోర్ట్ వెరిఫికేషన్ కావాలంటే నెలల తరబడి వే చి చూడాల్సి వచ్చేదని, స్వరాష్ట్రంలో దేశ విదేశాలకు ఉపాధి, చదువు కోసం వెళ్ళే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా పాస్ పోర్ట్ వెరిఫికేషన్‌ను సత్వరంగా పూర్తి చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్ర చారి, ఎస్‌బి డిఎస్పీ రవి, సిడిపిఓలు ఎల్ల య్య, అలేఖ్య, పోలీసులు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

సమర్ధపాలన, మోదీ నాయకత్వంతో భారతదేశాభివృద్ధి

- ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టే సత్తా మోదీకే ఉంది
- సమర్ధపాలనతోనే ప్రపంచ దృష్టిని ఆకర్శించిన ప్రధాని
- మహాజన్ సంపర్క్ అభియాన్‌తో ప్రజలకు చేరువ
- రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు భంగపాటు తప్పదు
- బీజేపీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్

పెద్దపల్లి, జూన్ 4(మనం ప్రతినిధి) : సమర్ధపాలన, పటిష్ట నాయకత్వం వల్లనే భారతదేశం అభివృద్ధిలో పురోగతి చెందుతుందని సబ్ కాసాత్ సబ్‌కా వికాస్ స్ఫూర్తిగా ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన సంస్కరణలు అద్భుత ఫలితాలను ఇస్తుందని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర సహ ప్రభారి అరవింద్ మీనన్ పేర్కొన్నారు. భారత ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించేందుకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లాకేంద్రంలోని అకేషన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014కు ముందు దేశంలో ప్రభుత్వం ఎన్నో అవినీతి పాలన చేసిందని, దీని వలన దేశం అన్ని రంగాలలో వెనుక పడిందని ఆరోపించారు. ఆతర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయని అనందం వ్యక్తం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టే సత్తా కేవలం నరేంద్ర మోదీకే ఉందని ఈవిషయాన్ని వివిధ దేశాలకు చెందిన ప్రధానులు పేర్కొనడం మోదీ ఘనతేనని అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేస్తామని ఆయన అన్నారు.

అవినీతిలో కూరుకుపోయిన బీఆర్ఎస్..

తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతోందని సీఎం కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెపుతామని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు చాలా వేగంగా బీఆర్ఎస్ దూరం అవుతోందన్నారు. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమయ్యిందని, డ్రగ్స్ మాఫియా రాష్ట్రాన్ని ఏలుతోందని, యువత చెడు మార్గంలో పయనిస్తున్నారని, పరీక్షా పేపర్ల లీకేజీ, పోలీసు పోస్టుల భర్తి చేయడంలో ఆలస్యం, సైబర్ క్రైంలో దేశంలోనే ఆగ్రస్థానంలో కొనసాగుతోందని దుయ్యబట్టారు. పంట నష్టపోయిన రైతులకు రూ.10వేలు ఇస్తానని మోసం చేసిన కేసీఆర్‌కు పదవిలో కొనసాగే అర్హత లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లు మార్చి అమలు పర్చడం తప్పా ప్రజలకు చేసిందేమిలేదని విమర్శించారు. అవినీతిని ప్రశ్నిస్తే బీజేపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని, భౌతిక దాడులకు పాల్పడడం బీఆర్ఎస్ పార్టీ ధౌర్జన్యాలకు పరాకాష్టన్నారు. అంతకుముందు ఒరిస్సాలో రైలు ప్రమాదంలో మరణించిన మృతులకు ఆత్మశాంతి కలుగాలని రెండు నిమిశాలు మౌనం పాటించారు. ప్రమాదంపై ధర్యాప్తు కొనసాగుతోందని, ప్రమాదానికి అసలు కారణాలు తెలియనున్నాయని పేర్కొన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్గాల ప్రదీప్‌కుమార్, రామగుండం మాజీ ఎమ్మె ల్యే సోమారపు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, మల్లికార్జున్, రావుల రాంనాథ్, పార్ల మెంట్ ప్రభారి విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి, బెజ్జంకి దిలీప్, తంగెడ రాజేశ్వర్‌రావు, దాడి సంతోష్, రాజం మహంత కృష్ణ, భీమారపు సంపత్, ఎర్రోళ్ల శ్రీకాంత్, పోల్సాని సంపత్‌రావు,సిలివేరు మధు, ముంజ రాజేందర్, వేణుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వరిసాగులో వెదజల్లే పద్ధతిని అవలంబించాలి : మంత్రి

- ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే
- తండ్రి తనయుడుతో కలిసి స్వయంగా విత్తనాలు చల్లిన మంత్రి

నాగారం,జూన్ 4(మనం న్యూస్)ః వరిసాగును వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం వలన రైతులకు అధిగ దిగుబడి వస్తుందని వెదజల్లే పద్ధతిని అవలంబించాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగ దీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాగారం మండల కేంద్రంలో ఏరువాక కార్యక్రమాన్ని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన తండ్రి రామచంద్రారెడ్డి, కుమారుడు వేమన్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌తో కలిసి తన వ్యవసాయ పొలంలో స్వయంగా విత్తనాలు వెదజల్లారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైతులు వాతావరణ విపత్తులకు గురి కాంకుడా ఆకాల వర్షంపడకుండా ముందస్తుగా వ్యవసాయ సాగు పనులు మొదలు పెట్టాలని సూచించారు. వ్యవసాయంపై సమాజంలో ఉన్న ఆపోహాలను నమ్మవద్దని ఏ సమయంలో విత్తనం వేసిన మొలకెత్తుతాయని వ్యవ సాయ శాస్త్రవేత్తలు తేల్చి చెప్పారన్నారు. గతంలో వ్యవసా యం సాగు

చేయాలంటే వర్షాలపై ఆధారపడే వాళ్లని నేడు తెలంగాణ ప్రభుత్వ హయంలో అటువంటి బాదలు ఏమి లేవని అన్నారు. వ్యవసాయానికి 24గంటల కరెంటు ఎస్సారెస్పీ కాలువ ద్వారా గోదా వరి జలాలను అందించి వ్యవసాయ సాగును పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. రైతు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుపై భారం పడకుండా చేస్తుందన్నారు. రైతులు వరితో పాటు అధిక అధాయాన్నిచ్చే ఇతర పంటలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఇరిగేషన్ సీఈ రమేష్‌బాబు, డీఈ పిచ్చయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, కూరం వెంకన్న, దోమల బాలమల్లు, చిప్పలపల్లి సోమయ్య, దేవర కొండ మురళి, చిప్పలపల్లి రాములు, చిప్పలపల్లి మల్లేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి ఘన స్వాగతం

జాజిరెడ్డిగూడెం, జూన్ 4(మనం న్యూస్) : రాష్ట్ర మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు మండల కేంద్రంలో కోటమర్తి గ్రామంలో బొడ్రాయి పండుగకు వెళ్తుండగా జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న, నాగారిగారి ప్రీతం, నియోజకవర్గింఛార్జి గుడిపాటి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, గూడెపు నాగరాజు, ఎల్లెంల కొమిరెల్లి, దాసరి రవీందర్, ఆకారపు శ్రీనివాస్, మామిడి నాగరాజు, నోముల నరేష్, అమీన్, మేకల రాంబాబు, యాదయ్య, వెంకన్న, మధు, ప్రవీణ్, రవి, నజీర్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

సురక్ష దినోత్సవం సందర్భంగా ర్యాలీ

భువనగిరి, జూన్ 4 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ నుండి 100 మీటర్ల జాతీయ జెండాతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పోలీస్, ఎక్సైజ్ శాఖ, సిబ్బందితో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు జిల్లా కలెక్టరు, డి. సి పి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డిసిపి రాజేష్ చంద్ర, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ధనుంజయ్ , కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వర చారి, పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సురక్ష దినోత్సవ ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

వైరా, జూన్ 4 (మనం న్యూస్) : వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైరా కమిషనరేట్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సురక్ష దినోత్సవాన్ని వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత , ఫ్రెండ్లీ పోలీస్ షీ టీమ్స్ ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలు పోలీస్ శాఖ వారు అమలు చేసి తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. పోలీస్ డాగ్ వ్యవస్థతో ఎన్నో కేసులు చేధించారని ,పట్టణాల్లో గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలు ద్వారా ఎన్నో కేసులు పరిష్కరించడానికి మార్గం సుగమైందని తెలియజేశారు. అనంతరం ర్యాలీ పాత సెంటర్ మీదుగా మధిర రింగురోడ్ బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చంద్రావతి, వైరా ఏసిపి యం.ఏ.రెహమాన్, వైరా సీఐ సురేష్, వైరా ఎస్ఐ వీరప్రసాద్ ,కొనిజర్ల ఎస్ఐ శంకర్రావు, చింతకాని ఎస్ఐ, తల్లాడ ఎస్ఐ తిరుపతి రెడ్డి, అన్ని విభాగాల పోలీసులు పాల్గొన్నారు.

మాధవీ రెడ్డి పోస్ట్ కార్డు ఉద్యమం

తిరుమలాయ పాలెం, జూన్ 4 (మనం న్యూస్) : 2018 ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతులకు లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చిన మరిచారని, రైతు రుణమాఫీ హామీని గుర్తు చేస్తూ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం మాధవిరెడ్డి రైతులతో కలిసి పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమానికి రైతుల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. కెసిఆర్ ప్రభుత్వం పట్ల రైతులు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం మండలం లోని రమణ తండాలో జరిగిన కార్యక్రమంలో మాధవీ రెడ్డి పాల్గొని గ్రామంలో ఉన్న రుణ మాఫీ కాక ఇబ్బంది పడుతున్న రైతులతో ముఖ్యమంత్రి కెసిఆర్‌కి పోస్ట్ కార్డు లు పంపిం చారు. ఈ సందర్భం గా మాధవీ రెడ్డి మాట్లాడుతూ రైతులను నట్టేట ముంచిన కెసిఆర్ రైతులను ఉత్సవాలు చేసుకొ మ్మనటం హాస్యాస్పధమని అన్నారు. రైతులు పోస్ట్ కార్డు రూపం లో కెసిఆర్ మరచిన ఋణ హామీని గుర్తుచేస్తున్నారని తెలిపారు. 2024 లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని రాహుల్ గాంధీ నాయకత్వం లో రైతు రాజ్యం తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకుడు గుగులోతు వీరన్న, గుగులోతు వెంకన్న, దారావత్ నాన్య, కిసాన్ సెల్ కూసుమంచి మండల ఉపాధ్యక్షుడు బత్తుల అంజయ్య రమణ తండా మాజీ సర్పంచ్ రామవత్ కైక లక్ష్మి బుజ్జి నరేష్ నాగేష్ అనేక మంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం విధిగా యాదవ్ భవన్‌ను ఏర్పాటు చేయాలి

- ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి

చిట్యాల, జూన్ 4(మనం న్యూస్): రాష్ట్రంలోని , ప్రతి గ్రామం, పట్టణాలలోని గొల్ల, కురుమల కాలనీలలో రాష్ట్ర ప్రభుత్వం విధిగా 'యాదవ్ భవన్' లను ఏర్పాటు చేయాలి. ఈ యాదవ్ భవన్ లను భవిష్యత్ తరాలకు విజ్ఞానాన్ని అందజేసే విజ్ఞాన భవన్ లుగా తీర్చిదిద్దాలి. అందులో పూర్తి స్థాయి గ్రంధాలు, శిక్షణనిచ్చే కంప్యూటర్లతో నిండి ఉండాలి., యాదవులను అన్ని రంగాలలో నైపుణ్యాణ్ణి పొందే కేంద్రాలుగా వాటిని అభివృద్ధి పరచాలి. గొర్ల కాపరి కొడుకు గొర్ల కాపరిలాగా కాకుండా... ప్రజా పరిపాలకుడిగా, డాక్టర్ ఇంజనీర్, శాస్త్ర జ్ఞుడిగా, చదువులో, ఆట, పాటలలో సర్వతోముఖాభివృద్ధి చెందే విధం గా యాదవ భవనాల ద్వారా ప్రోత్సహించాలి. గత కొన్నేళ్ళుగా వృత్తిపై ఆధారపడ్డ వాళ్ళకు చేస్తున్న జీవాల పంపిణీ ఆలస్యమౌతున్నందున రెండో విడత 'జీవాల' పంపిణీ తక్షణం చేపట్టడం వలన సగానికి సగం జీవాలు రాని గొల్ల, కురుమలకు ఉపయోగం జరుగుతుందని' ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. చిట్యాలలో పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన 'గొల్ల కురుమల (యాదవుల)' సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావే శంలో అనేక అంశాలను చర్చించి క్రింది తీర్మానాలు చేశారు.

1) యాదవ్ భవన్ లకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలి.

2) తక్షణం రెండో విడత జీవాల పంపిణీ చేయాలి.

3) జీవాల పంపిణీ స్థానంలో 21 జీవాలకు మార్కెట్ రేటు చొప్పున నగదు ఇస్తే స్థానిక దేశవాళీ జీవాలను కొనుగోలు చేసుకుంటారు.

4) వృత్తి దారులకు పూర్తి సబ్సిడీతో ఇస్తామంటున్న లక్ష రూపాయలు వృత్తి కొనసాగింపుకు ఏ మూలకూ చాలనందున 2 లక్షలకు పెంచి ఇవ్వాలి.

5) ప్రభుత్వం ఇస్తామని ప్రకటించిన 1 లక్ష రూపాయలు ప్రతి

నియోజకవర్గానికి 2 వేల మందికే ఇస్తామంటున్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో గొల్ల కురుమల కుటుంబాలు 5000 వేల కుటుంబాలు ఉన్నందున, నియోజకవర్గానికి ఇచ్చే సంఖ్యను 10,000 లకు పెంచాలి.

6) ఇండ్లు లేకుండా ఖాళీ స్థలాల్లో 3 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామన్న మొత్తాన్ని 5 లక్షల రూ. పెంచాలి.

7) ప్రభుత్వం కేవలం జీవాల పంపిణీ గురించి మాట్లాడుతోంది. తరతరాలుగా గొల్ల కురుమల జీవన నేపథ్యం పాడి పరిశ్రమ. ప్రభుత్వం పాడిని ప్రోత్సాహించడం లేదు. పూర్తి స్థాయి సబ్సిడీతో 5 లక్షల రూ. ఇచ్చి పాడి గేదెల ద్వారా పాడి పరిశ్రమను ప్రోత్సహించాలి. వట్టిమర్తి మాజీ సర్పంచ్ మెడబోయిన లింగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు... మోటె కిష్టయ్య యాదవ్, చొప్పరి నరసింహ యాదవ్, మెండె గోపాల్ యాదవ్, పోషబోయిన అయిలయ్య యాదవ్, మోటె మల్లయ్య యాదవ్, గండు అంజయ్య యాదవ్, ఆవుల అంజయ్య యాదవ్, పోషబోయిన మల్లేష్ యాదవ్, నూకల నరసింహ యాదవ్, శిర్రబోయిన బాలరాజు యాదవ్, తొడుసు సైదులు యాదవ్, పల్లగొర్ల వీరయ్య యాదవ్, బొబ్బిలి మల్లేశ్ యాదవ్, బాతుక మల్లేశ్ యాదవ్, కన్నెబోయిన సైదులు యాదవ్, మైల పిచ్చయ్య యాదవ్, కాలిన నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఉచిత వైద్య శిబిరం

భువనగిరి, జూన్ 4 (మనం న్యూస్): తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవా లలో భాగంగా శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో భువనగిరి పరిసర ప్రాంతాలలో గల తండాలలో ప్రతి ఆదివారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజకుమార్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆదివారం జగతి రామ్ తండా నందు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించి హాజరైన ప్రజలకు బీపీ, షుగర్, దంత పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను పంపిణీ చేసినట్లు డాక్టర్ అశ్లేష పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము నిర్వహించే పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమం తో పాటు ప్రతి ఆదివారం తండా, గ్రామపంచాయతీలలో ఈ ఉచిత దంత వైద్య శిబిరాలను కొనసాగించనునట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నందు గ్రామ సర్పంచ్ నునావత్ లలిత ఉపేందర్ నాయక్ మాట్లాడుతూ తండా, గ్రామ పంచాయతీలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి తమ గ్రామ ప్రజలకు సేవలు అందించాలి అని అనుకోవడం చాలా సంతోషకరంగా ఉందని, ఇటువంటి వైద్య శిబిరాలను మరిన్ని నిర్వహించి తండా గ్రామ పంచాయతీలలోని ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ వారికి అవసరమగు సూచనలను ఇవ్వవలసిందిగా కోరారు. ఈ వైద్య శిబిరంలో ఉపసర్పంచ్ నునావత్ భాస్కర్ నాయక్ మరియు ఎంపీటీసీ ధీరావత్ ప్రతిభ రాజేష్ నాయక్ మరియు గ్రామ పెద్దలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతల పర్యవేక్షణకు అత్యంత ప్రాధాన్యత

- ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య
- సత్తుపల్లిలో ఘనంగా సురక్ష దినోత్సవ వేడుకలు
- పోలీసు అమరవీరులకు, ఒడిశా రైలు దుర్ఘటన మృతులకు నివాళి

సత్తుపల్లి టౌన్, జూన్ 4 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో సురక్షా దినోత్సవాన్ని సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని, స్నేహపూర్వక విధానాలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సురక్ష దినోత్సవాన్ని నిర్వహిస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఈ సందర్భంగా పెట్రోలింగ్ కార్స్, బ్లూ క్లోట్స్, ఫైర్ వెహికిల్స్ నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జండా ఊపి ప్రారంభించారు. సత్తుపల్లి పట్టణం నుండి గంగారం గ్రామం వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే సండ్ర పాల్గొన్నారు. సత్తుపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద ఫైర్ సిబ్బంది వినూత్న విన్యాస ప్రదర్శనలు సురక్ష దినోత్సవ వేడుకల్లో ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రక్షణ శాఖ పట్ల ఎంతో శ్రద్ధ చూపడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ నేరవిభాగా నియంత్రణలో 2వ స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. నేడు ప్రతి పోలిస్ స్టేషన్ కు కొత్త వాహనాలు అందించి అవాంఛనీయ సంఘటనలకు చెక్ పెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. పెట్రో బైక్ లు,హైవే పెట్రో కార్ లు ద్వారా పోలీస్ శాఖ చాలా ప్రమాదాలు అరికడుతోందన్నారు. రాష్ట్రం లో శాంతి భద్రతల పర్యవేక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో హోం శాఖ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తోందన్నారు.

చెవిటి వెంకన్నయాదవ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జాజిరెడ్డిగూడెం, జూన్ 4(మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రెండోవసారి ఎన్నికైన చెవిటి వెంకన్నయాదవ్‌ను జాజి రెడ్డిగూడెం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్య క్షుడు శీగ నసీర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ ఇంఛార్జి గుడిపాటి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, ఎల్లెంల కొమిరెడ్డి,దాసరి రవీందర్, ఆకారపు శ్రీనివాస్, మామి డి నాగరాజు, నోముల నరేష్, అమీన్, మేకల రాంబాబు, యాద య్య, వెంకన్న, మధు, ప్రవీణ్, రవి, నజీర్, విక్రం పాల్గొన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ టికెట్ నాదే : మందుల సామేలు

జాజిరెడ్డిగూడెం, జూన్ 4(మనం న్యూస్) : తుంగతుర్తి నియో జకర్గ బీఆర్ఎస్ పార్టీ టికెట్ నాదే అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి మందుల సామేలు అన్నారు. ఆదివారం కోడూరులో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ ఎస్ పార్టీలో 23 ఏళ్లుగా కేసీఆర్ ఆడుగుజాడల్లో క్రమశిక్షణగా పని చేశానన్నారు. 14ఏళ్లు నియోజకవర్గంలో ఉద్యమాలు చేసి పార్టీ అభి వృద్ధి చేశానన్నారు. స్థానికుడైన నాకు ఉద్యమకారుల కోటలో టికెట్ ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌లకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో చెంచల శ్రీనివాస్, పేర్ల వెంకన్న, బొర్ర వెంకన్న, ప్రభాకర్, నర్సయ్య, క్రాంతి, నాగయ్య, వెంకులు, యల్లయ్య, వెంక టయ్య, నిద్ర సోమయ్య, నామల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు జరుపుకునే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదు

జాజిరెడ్డిగూడెం, జూన్ 4(మనం న్యూస్)ః దశాబ్ది ఉత్సవాలు జరుపుకునే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దరూరి యోగానందచారి అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన పదేళ్ల కాలంలో ప్రజలకు ఏం చేశారన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు లక్ష రుణమాఫి, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు, దళిత ముఖ్యమంత్రి వంటి హామీలను పూర్తిగా విస్మరించారన్నారు. రైతు బంధు పేరుతో రైతులకు ఇచ్చే వ్యవసాయ పరికాలు, ఇన్‌పుట్ సబ్సిడీలను బంద్ చేశారన్నారు. దళితబంధు పథకంలో అవినితికి పాల్పడి రూ. 3లక్షలు తీసుకున్న ఎమ్మెల్యేలు, నాయకుల జాబితాను సీఎం బహిరంగ పర్చాలని లేనిచో ముఖ్యమంత్రిపై హైకోర్టులో పీల్ దాఖలు చేస్తామని హెచ్చరించారు. ఉత్సవాలు చేసే అర్హత తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు.

నేడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5కె రన్

- ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి

తొగుట, జూన్ 04, మనం న్యూస్ : తొగుట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేడు ఫ్రెండ్లీ 5కె రన్ నిర్వహిస్తున్నట్లు తొగుట ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 5ః30 గంటలకు తొగుట పోలీస్ స్టేషన్ నుండి ఈ రన్ మొదలవుతుందన్నారు. ఈ 5కె రన్‌లో తొగుట మండల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

పోలీసుల సేవల వల్లనే సమాజం ప్రశాంతంగా వర్ధిల్లుతోంది

● మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, జూన్ 4 (మనం న్యూస్) : సమాజంలో శాంతి స్థాపన కోసం ఎన్నో సవాళ్ళను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ పోలీసులు అందిస్తున్న సేవల వల్లనే నేడు సమాజం ప్రశాంతంగా వర్ధిల్లుతోందని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కల్లోల జిల్లాగా పేరుగాంచిన కరీంనగర్ నేడు శాంతియుతంగా వర్ధిల్లేందుకు పోలీసులు అందించిన సేవలు నిలువెత్తు సాక్ష్యాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు ఆదివారం పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన సురక్ష దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసులు కుటుంబాలకు దూరంగా ఉంటూ రేయింబవళ్ళు అలుపెరుగకుండా నిర్వహిస్తున్న సేవల ఫలితంగా లక్షల కుటుంబాల్లో వెలుగులు నిండుకుంటున్నాయన్నారు. కరుడుగట్టిన నేరస్థులు, అసాంఘిక శక్తులపై పిడియాక్ట్ లను అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలోకి వస్తున్నాయని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ ల నిర్వహణతో ప్రమాదాలు తగ్గుముఖం పట్టడమే కాకుండా, ఎంతో మంది ప్రాణాలు రక్షించబడుతున్నాయని చెప్పారు. లేక్ పోలీస్ ఏర్పాటుతో మానేరు డ్యాం పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు తగ్గాయని మంత్రి పేర్కొన్నారు. డ్యాంలో ఆత్మహత్యాయత్నాలకు పాల్పడిన వందలాది మందిని రక్షించి, వారికి కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తూ అందిస్తున్న సేవలను అభినందించారు. కరోనా విజృంభన సమయంలో పోలీసులు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలందించారని కొనియాడారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం. వినియోగంతో ఎలాంటి నేరాలైన త్వరితగతిన ఛేదించబడుతున్నాయని చెప్పారు. ఆసుపత్రిలో బాలిక అపహరణ, పలు రోడ్డు ప్రమాదాలు, పలు సంచలనాత్మకమైన సంఘటనలు చేధించడిన విషయాన్ని ఉదహరించారు. కల్లోల జిల్లాగా పేరుగాంచిన కరీంనగర్ పోలీసులు అహర్నిషలు శ్రమించి ఎంతోమంది అజ్ఞాత తీవ్రవాదులను జనజీవన స్రవంతిలోకి తీసుకవచ్చారని, నేడు వారందరూ సమాజంలో గౌరవప్రదంగా కొనసాగుతున్నారని, ఈ కీర్తి పోలీసులకు మాత్రమే దక్కుతుందని చెప్పారు. నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళాలాలు, యువతకు కెరీర్ గైడెన్స్ అందించడంకోసం ప్రేరణ లాంటి కార్యక్రమాల నిర్వాహణ పోలీసులకు ప్రత్యేక గుర్తింపును తీసుకరావడంతోపాటు యువతను సన్మార్గంలో పయనింపజేయడం, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దడం సమాజాభివృద్ధిపట్ల పోలీసులకు ఉన్న భాద్యతను తెలియజేస్తున్నదని పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత పోలీస్ శాఖ సాంకేతికంగా ఊహించని రీతిలో అభివృద్ధి చెందిందని, ఫలితంగా పలు నేరాలు త్వరితగతిన ఛేదించబడటమే కాకుండా, నేరాల నియంత్రణకు పగడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల ఫిర్యాదులపై సత్వరం స్పందిస్తూ పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు తమవంతు సహకారం అందిస్తూ పోలీసుల సేవలను

సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమర్ధవంతమైన సేవలకు ప్రశంసాపత్రాలు

కమిషనరేట్ పరిధిలో సమర్ధవంతమైన సేవలందించిన వివిధ విభాగాలకు చెందిన 250 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్, కరీంనగర్ మేయర్ వై సునీల్ రావు, సుడా ఛైర్మెన్ జీవి రామకృష్ణారావు, కొత్తపల్లి మున్సిపల్ ఛైర్మెన్ రాజు, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణణ్, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి వెంకన్న, అడిషనల్ డిసిపిలు ఎస్ శ్రీనివాస్, యం భీంరావ్, ట్రైనీ ఐపిఎస్ అధికారి మహేష్ బాబాసాహెబ్, ఏసిపిలు తుల శ్రీనివాసరావు, టి.కరుణాకర్ రావు, వెంకటరెడ్డి, విజయసారధి, సత్యనారాయణ, విజయ్ కుమార్, కాశయ్య, గంగాధర్, ప్రతాప్, ఎస్సిఐ వెంకటేశ్వర్లు, కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావులతోపాటు పోలీసు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, మినిస్టీరియల్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సురక్ష దినోత్సవ ప్రదర్శనకు విశేష స్పందన

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన పోలీసులు, ఆ విభాగాల పనితీరును తెలియజేస్తూ కరీంనగర్లో నిర్వహించిన భారీ వాహనాల ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఈ ర్యాలీని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్, చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్, జిల్లా కలెక్టర్ కర్ణణ్, పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడుతో కలిసి ప్రారంభించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ప్రదర్శన వన్ టౌన్ పోలీస్ స్టేషన్, కమాన్ చౌరస్తా, ఇందిరాచౌక్, ఐబి చౌరస్తా కోర్టు చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీరోడ్, రాజీవ్ చౌక్, తెలంగాణ అమరవీరుల స్థూపం మీదుగా తిరిగి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు చేరుకుంది. 70కి పైగా వాహ

నాల శ్రేణితో ఈ భారీ ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో భాగంగా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలు, అధికారులకు చెందిన వాహనాలు ఉన్నాయి. సౌండ్ సిస్టం తో కూడిన వాహనం, వజ్ర, ట్రాఫిక్ బుల్లెట్ మోటార్ సైకిళ్ళు, కమెండోలు, టాస్క్ ఫోర్స్, రోబో విభాగం, డాగ్ స్క్వాడ్ లేక్ పోలీస్, సివిల్, సిటి ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాలు, షీటీం, బ్లూకోల్ట్స్, పెట్రోకార్, కళాబృందం, పాస్ పోర్ట్ వెరిఫికేషన్, సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, క్లూస్ టీం, పోలీస్ బ్యాండ్, అగ్నిమాపకశాఖ విభాగంతోపాటు కమీషనరేట్ లోని పోలీసు అధికారుల వాహనాలతో ఈ ప్రదర్శన కొనసాగింది.

స్కేటింగ్ తో చిన్నారుల స్వాగతం

ఈ ర్యాలీలో పాల్గొన్న వివిధ వాహనాల్లో ఉన్న వివిధ విభాగాలకు చెందిన పోలీసులకు జాతీయజెండా చేతబూని స్కేటింగ్ చేస్తూ చిన్నారులు ఇందిరాచౌక్ వద్ద స్వాగతం పలికారు. ఈ స్వాగతం పక్రియ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పోలీసులకు స్వాగతం పలికిన చిన్నారులను మంత్రి గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణణ్, పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడులు అభినందించారు.

బాంబులు నిర్వీర్యం, అగ్నిప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో సేవలపై ప్రదర్శన

ఈ ప్రదర్శనలో భాగంగా ఇందిరాచౌక్ వద్ద అమర్చబడిన బాంబులను గుర్తించడం, ఎక్కువ ప్రాణనష్టం, ఆస్థినష్టం జరుగకుండా వాటిని నిర్వీర్యం చేసే విధానాన్ని బాంబ్ డిస్పోజబుల్ స్వాడ్, డాగ్ స్క్వాడ్ లు ప్రదర్శించాయి. అగ్నిప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో మంటలను ఆర్పేందుకు తీసుకునే చర్యలపై అగ్నిమాపకశాఖ అధికారులు సిబ్బంది ప్రదర్శన ఆకట్టుకుంది. బాంబులను గుర్తించడం, నిర్వీర్యం చేయడం, అగ్నిప్రమాదాలు సంభవించిన సందర్భంలో చేసే సహాయక చర్యలపై ప్రదర్శనలిచ్చిన పోలీస్ శాఖలోని డాగ్ స్వాడ్, బాంబ్ డిస్పోజబుల్ స్వ్వాడ్, అగ్నిమాపక సిబ్బందిని మంత్రి గంగుల కమలాకర్, కలెక్టర్ ఆర్వి.కర్ణన్, పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడులు అభినందించారు.

ఘనంగా భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి మహోత్సవం

శంకరపట్నం, జూన్ 4 (మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో ఆదివారం భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి సంవత్సర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు బోనమెత్తుకొని ఊరేగింపుగా వెళ్లి, భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపనా స్థలానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

వీణవంక, జూన్ 4 (మనం న్యూస్) : మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పరామర్శించి వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, సర్పంచులు అనూష సతీష్, పోతుల నర్సయ్య ,ఆయా గ్రామాల ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి

వీణవంక, జూన్ 4(మనం న్యూస్) : మండలంలోని హిమ్మత్ నగర్, రెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి,కోర్కల్,కనపర్తి, గంగారం గ్రామాలలోని కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఆదివారం ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి ఆయా లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి 6 కళ్యాణ లక్ష్మి చెక్కులను 4 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ నల్ల మమత తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు నర్సయ్య, అనూష సతీష్, రాధ, వరలక్ష్మి స్వామి, కోమల్‌రెడ్డి, రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల రవీందర్‌రెడ్డి, మారం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెట్టుపై నుంచి జారిపడి వ్యక్తి మృతి

ముత్తారం, జూన్ 4 మనం న్యూస్ : చెట్టుపై నుంచి జారిపడి ఒకరు మృతి చెందిన సంఘటన ముత్తారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ముత్తారంకు చెందిన పెయ్యాల చంద్రయ్య (65) తన ఇంటి వద్ద ఉన్నచెట్టు నరకడానికి చెట్టుపైకి ఎక్కాడు ఈ క్రమంలోని అతను కాలుజారి చెట్టుపై నుంచి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో చంద్రయ్యకు తీవ్ర గాయాలు కాగా గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకుపోగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై భేతి రాములు తెలిపారు.

సుల్తానాబాద్ చెరువులో మహిళ మృతదేహం లభ్యం

సుల్తానా బాద్, జూన్ 4 మనం న్యూస్ : చెరువులో మహిళా మృతదేహం బయటపడిన సంఘటన సుల్తానాబాద్‌లో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బంధువుల కథనం ప్రకారం మృతురాలు రేణుక 40 సంవత్సరాలు వయస్సు ఉంటుందని,రజక కులానికి చెందినదిగా గుర్తించారు. రెండు నెలల క్రితం ఆమె భర్త చనిపోవడంతో ఆమె ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో మనస్థాపానికి గురై చెరువులో పడి చనిపోయినట్లు ఉంటుందని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయేందర్ తెలిపారు.

పవర్‌లూమ్ బంద్ పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్, జూన్ 4 (మనం న్యూస్) : పవర్ లూమ్ కార్మికులకు పదిశాతం యారన్ సబ్సిడీ అందించడంతో పాటు వర్క్ టు ఓనర్ పథకాన్ని తక్షణమే అందించాలనే డిమాండ్లతో చేనేత జౌళి శాఖ కార్యాలయం వద్ద ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న 24గంటల పవర్లూమ్ బంద్, 24 గంటల దీక్షా కార్యక్రమ పోస్టర్‌ను సిఐటియు కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్ మాట్లాడుతూ పవర్లూమ్ కార్మికులకు రావలసిన 2020 బతుకమ్మ చీరల పదిశాతం యారన్ సబ్సిడీ అందించడంలో ప్రభుత్వ అధికారులు దాటవేసే ధోరణి కొనసాగిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పవర్లూమ్ కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా 24 గంటలు పవర్లూమ్ బంద్, 24 గంటల నిరసన దీక్ష కార్యక్రమాల్లో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్, నక్క దేవదాస్, గుండు రమేష్, బెజగం సురేష్, కనుకుంట్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

కుల వృత్తులకు జీవం పోసింది కెసిఆర్ సర్కార్

కరీంనగర్, జూన్ 4 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలప్రజలు సంతోషంగా ఉండాలని, కుల వృత్తులకు జీవం పోసింది కేసీఆర్ సర్కారే అని బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం రాంనగర్‌లోని పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని మంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాన్ని పరిశీలించిన ఆయన ముదిరాజ్ కులస్తుల విజ్ఞప్తి మేరకు 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తమ విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేసిన మంత్రిని ముదిరాజ్ కులస్తులు శాలువా కప్పి భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని అన్ని కులాల ఆత్మగౌరవ భవనాలకు ప్రభుత్వ నిధులతో పాటు హైదరాబాద్ నడి బొడ్డున ఖరీదైన స్థలాలు మంజూరు చేసిందని గుర్తు చేశారు. కరీంనగర్ రామ్‌నగర్‌లోని ముదిరాజ్ కులస్తుల ఆత్మగౌరవ భవనానికి 30 లక్షల నిధులు మంజూరు చేసినట్టు వెల్లడించారు. అన్ని వర్గాల ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో కరీంనగర్ అభివృద్ధిలో వెనుకబడిందని అన్నారు. 9 ఏండ్ల తెలంగాణ పాలనలో కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్‌గౌడ్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు పెంట సత్యం, వరాల నారాయణ, నాయకులు కొట్టే మల్లేశం, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

అబద్ధాలతో మోసం చేస్తోన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

తిమ్మాపూర్, జూన్ 4 (మనం న్యూస్) : ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయకుండా అబద్ధాలతో మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందేనని కరీంనగర్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర పిలుపు నిచ్చారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గొల్లపల్లి గ్రామంలో మహా సంపర్క్ కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలో తొమ్మిదేళ్లుగా పటిష్టమైన పాలన అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ విజయాలను గడప గడపకు వివరించేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండలంలోని మేధావులు, జాతీయత విషయంలో పరిజ్ఞానం ఉన్నవారిని, హిందూ సమాజంపై జరుగుతున్న ఆకృత్యాలపై ఎత్తిచూపే వారందరితో సమ్మేళనం నిర్వహించాలని సూచించారు. మానకొండూర్ నియోజకవర్గంలో ఈ సారి బిజెపి అభ్యర్థిని గెలిపించుకునేలా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మానకొండూరు నియోజకవర్గంతో పాటు తిమ్మాపూర్ మండలంలో అమలుకానీ హామీలపై గ్రామాల వారీగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల మోహన్, జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కాల్వ శ్రీనివాస్, జంగ సునీల్ రెడ్డి, వేల్పుల మల్లేశం, మొట్కూరి రమేష్ తో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్, జూన్ 4 (మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాప్‌ను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో పర్యటించిన ఆయన లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కళ్యాణలక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసి, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సత్వరమే పరిష్కరించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ ఆరెల్లి వనజ వెంకటేష్ దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. అనంతరం తిమ్మాపూర్-పోరండ్ల గ్రామాల మధ్యలో ఇటీవల నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రెడ్డి త్రివేణి తిరుపతిరెడ్డి, తహసిల్దార్ కే. కనకయ్య, బిఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగల ఏకానందం, ఆశోద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహాజన్ సంపర్క్ అభియాన్‌ను విజయవంతం చేయాలి

● బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్

కరీంనగర్, జూన్ 4 (మనం న్యూస్) : బిజెపి ఆధ్వర్యంలో గత నెల 30 నుంచి ఈ నెల 30వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహిస్తోన్న మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక 18వ డివిజన్ లో బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్ వివిధ మోర్చాల సంయుక్త కో-ఆర్డినేటర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతే కార్యకర్తలతో సమ్మేళనం, మోర్చా సంయుక్త సమ్మేళనం అసెంబ్లీ బహిరంగ సభ, 21వ తేదీన యోగా దినోత్సవం, 23వ తేదీ బలిదాన్ దివాస్ కార్యక్రమాలతో పాటు 23 నుండి 30వ తేదీ వరకు ఇంటింటికి మోడీ అభివృద్ధి విజయాల గురించి ప్రతి ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ విజయాలు, సంక్షేమ పథకాలు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ జోన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మీరాజం, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణ రెడ్డి, పశ్చిమ జోన్ఎస్టి మోర్చా అధ్యక్షులు రవి నాయక్, ఓబిసి కార్యదర్శి చంద్రగిరి వేణు తదితరులు పాల్గొన్నారు.

ఓదెలలో పద్మశాలీయుల ఆత్మీయ సమ్మేళనం

- నేత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది
- పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్

ఓదెల, జూన్ 4 మనం న్యూస్ : ఓదెల మండల కేంద్రంలో మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో పద్మశాలీయుల ఆత్మీయ సమ్మేళనం మరియు నూతనంగా ఏర్పడిన ఓదెల పద్మశాలి సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఈ సందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్,చేనేత జౌళి శాఖ మంత్రి కేటీఆర్ నేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని అందులో ముఖ్యంగా నేతన్న బీమా పథకం నూలు,రంగుల పై సబ్సిడీ ట్రిస్ట్ పథకం వర్కర్‌లు ఓనర్ పథక మరమగ్గాల ఆధునికరణ ప్రతి ఏటా కోటి 20 లక్షల బతుకమ్మ చీరలు నేత కార్మికుల చేత తయారు చేయించి వారికి ఉపాధి కల్పించడం నేత కార్మికులకు ఆసరా పెన్షన్లు ఇవ్వడం లాంటి అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి నేత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో పద్మశాలీలు ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట ఉండి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ క్యాడర్‌కుచెందిన ఐఏఎస్ పరికిపండ్ల నరహరి మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా వెనుకబడ్డారని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో పలు పార్టీలు పద్మశాలీలకు పది వరకు టికెట్లు కేటాయించాలని అన్నారు. పద్మశాలీలు విద్యా రంగంలో ముందున్నారని అలాగే పద్మశాలి,బీసి యువతకు బిఐసిసిఐ ద్వారా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవడానికి సరైన సలహాలు సూచనలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. పద్మశాలీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం ఉండాలని తాను కోరుకుంటున్నాను అని అన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో పద్మశాలీల భాగస్వామ్యం అసెంబ్లీలో కచ్చితంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల మరియు గ్రామపద్మశాలి కమిటీ సభ్యులను బొద్దుల లక్ష్మణ్ చేనేత శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్,వలస నీలయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొలిపాక సుజాత,యువజన సంఘం అధ్యక్షులు మెరుగు యాదగిరి ,చీకట్ల మొండయ్య, ఓదెల పద్మశాలి సంఘం మండలాధ్యక్షులు పర్స రమేష్,గ్రామశాఖ అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు,మండల నూతన కమిటీ వారు,మండలంలోని గ్రామాల నూతన కమిటీ వారు పెద్ద ఎత్తున పద్మశాలీలు పాల్గొన్నారు.

వడదెబ్బతో ఒకరు మృతి

- గుండెపోటుతో మరొకరు మృతి
- పలువురి సంతాపం



పెద్దవంగర, జూన్ 4(మనం న్యూస్) : వడదెబ్బతో ఒకరు, గుండెపోటుతో మరొకరు వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో ఈదురు చంద్రయ్య(58) తనకున్న మేకలను కాసుకుంటూ జీవనోపాధిని పొందుతున్నాడు. గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి వడగాలు వీయడంతో వడదెబ్బ తగిలి శనివారం రాత్రి మరణించాడు. దీనితో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చంద్రయ్య మృతదేహాన్ని బిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పోచారం గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మద్దేల శ్రీనివాస్ తండ్రి చిన్న సోమయ్య(65) గుండెపోటుతో మరణించారు. వారి పార్థివదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దంతాలపల్లి ఉపేందర్, గ్రామ మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు దండుగల ఎల్లయ్య, మైనార్టీ సెల్ ప్రచార విభాగం నాయకులు ఎస్ కే సైదులు, తాపీ యూనియన్ మండల అధ్యక్షులు భాషబోయిన యాకయ్య, వార్డు సభ్యులు దంతాలపల్లి ఎల్లయ్య, నాయకులు తురక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కేంద్రం

- రైల్వే మంత్రి రాజీనామా చేయాలి
- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

కరకగూడెం జూన్ 4 (మనం న్యూస్): కరకగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని అన్నారు.ఒడిశాలోని బాలాసోర్ సమీపంలో శుక్రవారం రాత్రి బెంగళూరు-హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, షాలిమార్-చెన్నై సెంట్రల్ కోరమండల్ ఎక్స్ ప్రెస్, గూడ్స్ రైలు ప్రమాదం జరగడంతో దాదాపు 280 నుంచి 300 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 900 నుంచి 1000 మంది గాయపడ్డారన్నారు.రైళ్ల ప్రమాదాలను నియంత్రించేటటువంటి కవచ్ వ్యవస్థ ఎక్కడ అని ప్రశ్నించారు.ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదం అత్యంత భయానకమైనదని, ఇది అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు.రైలు ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహిస్తూ మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే 50 లక్షల రూపాయలు అలాగే తీవ్రంగా గాయపడిన వారికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ బీజేపీ ప్రభుత్వం ఎప్పుడూ కూడా రైలు వేగవంతం గురించి ఆలోచించింది కానీ ప్రజల సేఫ్టీ గురించి ఏనాడు ఆలోచించలేదు అన్నారు.దేశంలోనే ఒడిశాలో జరిగిన రైలు ఘటన బాధను కలిచివేసింది. కావున ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రభుత్వ రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

జాతీయ సమితి సభ్యులుగా ఓరుగంటి శేషగిరి రావు

ఖమ్మం రూరల్, జూన్ 4 (మనం న్యూస్) : ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది ఓరుగంటి శేషగిరిరావు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ నెల ఒకటి నుండి నాలుగో తేదీ వరకు కేరళ రాష్ట్ర రాజధాని త్రివేంద్రమ్ లో జరిగిన 11వ జాతీయ మహాసభలలో తెలంగాణ రాష్ట్రం నుండి ఏడుగురు జాతీయ సమితికి ఎన్నికయ్యారు. వీరిలో ఖమ్మం జిల్లా నుండి ఓరు గంటి శేషగిరిరావు ఉన్నారు. ఏదులాపురం గ్రామానికి చెందిన శేషగిరిరావు ఏలూరులోని సి ఆర్ రెడ్డి లా కాలేజీ నుండి 1999 వ సంవత్సరంలో లాపట్టా పొందారు. 2000 వ సంవత్సరం లో ఖమ్మం బార్‌నందు పేరు నమోదు చేయిం చుకున్నారు. న్యాయవాది గా 23 సంవత్సరాల అనుభవం ఉన్న శేషగిరిరావు 2000 సంవత్సరంలోనే ఏఐఎల్ ఛ్‌లో సభ్యత్వం తీసుకొని అంచలంచెలుగా ఎదిగారు. అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్)లో పని చేసిన అనుభవం ఉన్న, మృదుస్వభావి అయినా అయన గతంలో ఏదులాపురం గ్రామం నుండి సిపిఐ తరుపున ఎంపీటీసీ గా గెలుపొందారు. ఆయన ఎన్నిక పట్ల సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగా ని ప్రభాకర్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ మౌలానా, సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ లతో పాటు తెలంగాణా బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవ్ రావు ఆయనకు అభినందనలు తెలియజేశారు. న్యాయవాద సమస్యల పరిష్కారం పై కృషి చేస్తామని శేషగిరిరావు తెలిపారు.

లక్ష్మీపురం యువకులకు వాలీబాల్ కిట్ అందజేత

ఆళ్లపల్లి, జూన్ 4 (మనం న్యూస్) : మండల పరిధిలోని లక్ష్మి పురం గ్రామంలోని యువకులకు స్థానిక ఎస్ఐ రతీష్ వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలో రాణించాలని క్రీడల వల్ల మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేస్ కోటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్

మధిర,జూన్4(మనం న్యూస్): కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పేర్కొన్నారు. హాథ్ సే హాథ్ జోడోయాత్ర లో భాగంగా దేశినేని పాలెం గ్రామ కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూమాటి నర్సిరెడ్డి, ఆవుల కిరణ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయబోయే పథకాలు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్, ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కిందన్నారు. ఇకపై మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం, రైతు పంటకు గిట్టుబాటు ధర,రైతుకు పెట్టుబడికి ఎకరాకు 15000 ఆర్థిక సహాయం,కాంగ్రెస్ ప్రభుత్వంలోకి రాగానే 500 లకే గ్యాస్ సిలిండర్ఇస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనధని కుమార్, సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, గ్రామ కాంగ్రెస్ నాయకుడు తూమాటి నవీన్ రెడ్డి,మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు పారుపల్లి విజయ్ కుమార్ సంపసాల రామకృష్ణ, ఆదిమూలం శ్రీనివాసరావు మైలవరపు చక్రి, జమీల్ పాషా, సందీప్ కుమార్, బొల్లెపోగు సత్యానందం,గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆవుల శీను, కంచం రామకృష్ణ, మారెల్లి బాలు, జినుగు నాగరాజు, కూపెల్లి ఉమాశంకర్ శాఖమూరి, శాకమురి చిన్న శేషయ్య, శాఖమూరి రామారావు, రంగిశెట్టి శ్రీనాథ్, మొదలగు వారు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండాను మోయని వ్యక్తిని ఎమ్మెల్యేని చేసాం

- నమ్ముకొని గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలను వెన్నుపోటు పొడిచాడు
- ఎప్పటికైనా పాలేరు గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే
- ఆత్మీయ సమ్మేళనంలో ఘాటైన వ్యాఖ్యలు చేసిన రాయల

తిరుమలాయపాలెం, జూన్ 4(మనం న్యూస్) : పాలేరు నియోజకవర్గంలో జరిగిన 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బీఫామ్ తెచ్చుకున్న వ్యక్తికి కనీసం కాంగ్రెస్ జెండా మోయటం కానీ కాంగ్రెస్ జెండాను చూడటం కానీ తెలియదని, అయినా గెలిపిస్తే పార్టీకి ద్రోహం చేశాడని పాలేరు నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు అన్నారు. మండల పరిధిలోని దమ్మాయిగూడెం సమీపంలో రాయల నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించిన తిరుమలాయపాలెం కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలో ఎప్పటికైనా ఎగిరేది కాంగ్రెస్ జెండా నేనని, పాలేరు గడ్డ కాంగ్రెస్ అడ్డ అని అన్నారు. ఐదు నెలల్లో జరగనున్న కురుక్షేత్ర యుద్ధానికి కాంగ్రెస్ సైనికులు సిద్ధమయి తెలంగాణలో రాజ్యమేలుతున్న రాక్షస పాలనను అంత మొదించాలని కోరారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వస్తుందని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ధరణి పెద్ద మోసమని, ఎవరో ఆధీనంలో తన భూముల్ని పట్టాలు చేసేందుకు ధరణి తీసుకొచ్చారని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి ఒక్క ఆమె కూడా నెరవేర్చలేదని రైతులకు రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం మాటలకే పరిమితం తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని విమర్శించారు. పాలేరు ప్రజలు ఎంతో చైతన్యవంతులని వెన్నుపోటు పొడిచిన వ్యక్తిని విశ్వసించరని కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇస్తే పాలేరు నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తనను ఆశీర్వదించాలని తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల నుండి పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు రాయల నాగేశ్వరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువను కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వల్ల దుర్గాప్రసాద్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, కళ్లెం వెంకటరెడ్డి పోట్ల కిరణ్ మాజీ సర్పంచ్ భాను వెంకన్న రేఖ ముత్తయ్య ప్రముఖ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య పాలేరు డివిజన్ నాయకులు ఉన్నం రాజశేఖర్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ మోహన్,ఎంపీటీసీ లు గుగులోత్ పాపా నాయక్ లింగయ్య రజిత శ్రీనివాస్ సర్పంచ్ లు బొబ్బిలి భరత్ చంద్ర బైర మౌనిక మహేష్ జూలకంటి సాగర్ రెడ్డి రాములు మాజీ ఎంపీటీసీ లు మాజీ సర్పంచ్ లు వివిధ మండల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు నియోజకవర్గం స్థాయి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పాల్వంచలో ఘనంగా సురక్ష దినోత్సవ ర్యాలీ

- తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

పాల్వంచ టౌన్, జూన్ 4 (మనం న్యూస్) : పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సురక్ష దినోత్సవం ర్యాలీ పాల్వంచ అంబేద్కర్ సెంటర్ లో పోలీసులు ఘనస్వాగతం పలికారు. ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్ష దినోత్సవ వేడుకలలో పెట్రోలింగ్ కార్లు, బ్లూ కోర్స్ వాహనాలు, అగ్నిమాపక వాహనాలతో పాల్వంచలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎస్పి వినీత్ జి, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య హాజరయ్యారు. లక్ష్మీదేవి పల్లి సెంట్రల్ పార్క్ వద్ద నుంచి ప్రారంభమైన కార్యక్రమం పాల్వంచ దమ్మపేట సెంటర్, అంబేద్కర్ సెంటర్, నటరాజ్ సెంటర్ మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సర్కిల్ డిఎస్పి, సిఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపిపి

కురవి, జూన్ 04 (మనం న్యూస్) : కురవి మండలం నేరడ గ్రామం ప్రధాన రహదారి నుండి కాటమయ్య గుడి వరక ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో ఎంపీపీ నిధుల నుండి మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపిపి గుగులోత్ పద్మావతి రవినాయక్ ప్రారంభించారు. ఈ మేరకు గౌడ సంఘం వారు ఎమ్మెల్యే ,ఎంపీపీ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి,ఽసర్పంచ్ గుండోజు శ్రీనివాస్,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, ఉప సర్పంచ్ మామిడాల హేమంత్, పార్టీ అధ్యక్షులు మల్లెపాక మధు,నీలం నాగరాజు,గాదె గానికాంతయ్య,మడూరియాకయ్య,కొత్తనరేష్,మడ్డిసత్యమూర్తి,,మడ్డివేఎఘరాజు,కొయ్యలసత్యం,రామ్మూర్తి,యాలాద్రి,శ్రీకాంత్, నారాయణ, యాకయ్య,మాళోత్ రమేష్,బుచ్చిరాములు,వెంకన్న,రమేష్,లింగన్న, గుగులోతు వీరన్న,ఇరుగు నాగరాజు,సైదులు తదితరులు పాల్గొన్నారు..

ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తుల స్వీకరణ

కురవి, జూన్ 04 (మనం న్యూస్) : కురవి మండలం గుండ్రాతి మడుగు గ్రామం పెద్ద తండా గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 108, 109లోని మొత్తం విస్తీర్ణం 1:20 గుంటలు ప్రభుత్వ భూమిని అర్హులైన పేద ప్రజలకు 75 గజాల చొప్పున ఇండ్ల పట్టాలు కోసం దరఖాస్తుల స్వీకరించారు. వీటిని పరిశీలించి సోమవారం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ నందు గ్రామసభ ద్వారా లబ్ధిదారులు ఎంపిక చేయనున్నట్లు ఎంపీపీ పద్మావతి రవి నాయక్ జడ్పిటిసి బండి వెంకటరెడ్డి, సర్పంచ్ ప్రసాద్ తెలిపారు. వార్డ్ మెంబర్లు, పెద్దతండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలు, అందరూ హాజరు కావాలని కోరారు.

అద్భుతమైన శాస్త్రీయ నృత్య ప్రదర్శన

కురవి, జూన్ 4(మనం న్యూస్) : శ్రీమత్ ఖాద్రి లక్ష్మినరసింహ్మహ స్వామి నృత్య నీరాజనం 2023 సందర్భంగా, కదిరి లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థానం లో, శ్రీ సత్య సాయిబాబా జిల్లా, ఆంధ్రప్రదేశ్ వండర్ బుక్ అఫ్ రికార్డు, అభిజ్ఞ నృత్యాలయం హిందూపురం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి లో శాస్త్రీయ నృత్య పోటీలను ఆదివారం ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాల నుండి కళాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కురవి మండల కేంద్రానికి చెందిన ముంజాల అర్చన తెలంగాణ నుండి ఈ కార్యక్రమంలో పాల్గొని అద్భుతమైన శాస్త్రీయ నృత్య ప్రదర్శన, భరతనాట్యం ప్రదర్శించింది. ఆరు సంవత్సరాల వయసులోనే అద్భుతమైన నాట్య ప్రదర్శనకు గాను వండర్ బుక్ అఫ్ రికార్డు లో అర్చన కు అవకాశం కలిపించి ఇంటర్నేషనల్ వండర్ బుక్ అఫ్ రికార్డు ప్రశాంస పత్రాన్ని నిర్వాహకులు అందచేవారు. అభిజ్ఞ నృత్యాలయం అర్చన కు 'నాట్య కళా ప్రతిభ 'అవార్డు తో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు డా. పెదబల్లి వెంకటరెడ్డి, మాజీ శాసనసభ్యులు యమ్. ఎస్ పార్థసారధి, అభిజ్ఞ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత

- ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన కర్తవ్యం
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవం

ఖమ్మం, జూన్ 04 (మనం బ్యూరో) : రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని, ప్రజల భద్రతే ప్రధాన కర్తవ్యం గా పోలీస్ వ్యవస్థ నిర్విరామంగా పని చేస్తున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగం గా పోలీస్ శాఖ, జిల్లా పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ అధ్వ ర్యంలో ఆదివారం చేపట్టిన సురక్ష దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కాలేజ్ గ్రౌండ్స్ నుండి చేపట్టిన పోలీసుల వాహనాల ర్యాలీని మంత్రితో పాటు ఎంపీలు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు జెండా ఊపి ప్రారంభించారు. కాలేజ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ ఇల్లందు సర్కిల్, ఐటి హబ్, జిల్లా కోర్టు, ఇందిరా నగర్ సర్కిల్, మీదుగా చెన్నై షాపింగ్ మాల్, జెడ్పీ సెంటర్, జమ్మి బండ, తుమ్మల గడ్డ, చర్చ్ కాంపౌండ్, శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ పోలీస్ కమాండ్ కంట్రోల్, బోస్ బొమ్మ సెంటర్, గ్రైన్ మార్కెట్, హర్కర బావి సర్కిల్, గణేష్ గంజ్, గాంధీ చౌక్, పి ఎస్ ఆర్ రోడ్, నయా బజార్, కాల్వోడ్డు, జూబ్లీ క్లబ్, మయూరి సెంటర్ మీదగా పాత బస్ స్టాండ్ వరకు భారీ సాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా, నేరాలు, సైబర్ క్రైమ్ వంటి సాంకేతికతో ముడిపడి ఉన్న నేరాల వంటి సవాళ్ళను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం సర్వసన్నద్ధమై ఉందన్నారు. మహిళల భద్రత విషయంలోనూ హోం శాఖ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తున్నదని అందుకు తగు ప్రణాళికలు చేసి విజయవంతంగా అమలు చేస్తున్నదన్నారు. ఖమ్మం జిల్లాలో పోలీస్ పని తీరు అద్భుతంగా ఉందని వారి సేవలను మంత్రి కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ పటిష్ట నిర్ణయాల వల్ల అరాచక శక్తులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపడం జరిగిందన్నారు. తెలంగాణా పోలీస్ శాఖ శాంతి భద్రతల నిర్వహణలో అద్భుతంగా పని చేస్తోందని, దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని తెలిపారు. ఖమ్మంను కమిషనరేట్ గా చేసుకుని ప్రజల భద్రతతో పాటు శాంతి భద్రతలో అద్భుతంగా పని చేస్తుందన్నారు. కమిషనరేట్ ఏర్పాటు వల్లే నేరాలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అవసరమైన అన్ని రకాల తోడ్పాటును అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో పోలీస్ శాఖలో అనేక సంస్కరణలు చేపట్టడం వల్లే నేడు రాష్ట్ర భద్రత అద్భుతంగా ఉందన్నారు. పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరావు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని సేవలను మన రాష్ట్రంలో పోలీస్ శాఖ అందిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ సేవ అనేది ప్రముఖమైందన్నారు. స్నేహపూర్వక పోలీస్ వ్యవస్థకు చిరునామాగా మన తెలంగాణ పోలీస్ వ్యవస్థ నిలిచిందన్నా రు. ఖమ్మం ప్రజానీకానికి నిస్వార్థమైన సేవలను అందించడంలో ఖమ్మం పోలీస్ ముందుందన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించుకునేలా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించిదన్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసేలా ఆయన ప్రత్యేకంగా శ్రద్ధ వహించారన్నా రు. 2014 ముందు పోలీస్ స్టేషన్ కి వెళ్లాలంటే ఇనుప కంచె గుర్తొచ్చే రోజులు మనందరికీ తెలుసునని అన్నారు. ముఖ్యమంత్రి పోలీస్ శాఖ పై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో పోలీస్ స్టేషన్ల రూపురేఖలే మారిపో యాయన్నారు. ఖమ్మం పోలీస్ కేరాఫ్ ఫ్రెండ్లీ పోలీస్కు చిరునామాగా నిలిచిందన్నారు.జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించు

కోవాలన్నారు. ఖమ్మం పోలీస్ లా అండ్ ఆర్డర్ను అదుపులో పెట్టింద న్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా జాబ్ మేళాను నిర్వహించి ఖమ్మం పోలీస్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వా మ్యం అయిందన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఖమ్మం పోలీస్.ఖమ్మం పోలీస్ అంటే ఫ్రెండ్లీ పోలీస్. అనే తరహాలో ఖమ్మం పోలీస్ శాఖ ప్రజా సేవకై పనిచేస్తుందన్నారు. సంఘ విద్రోహక శక్తులను అణగదొక్కేలా, శాంతి భద్రతలను కాపాడటంలోనూ, ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం పెంపొందించేలా ఖమ్మం పోలీస్ తగు చర్యలు తీసుకుందన్నా రు. ముఖ్యంగా యువతను సన్మార్గంలో నడిపించేలా ఖమ్మం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు అమోఘం అన్నారు. ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మాట్లాడుతూ ఖమ్మం పోలీస్ శాఖ ర్యాలీకి ప్రజల్లో వచ్చిన స్పందన చూస్తుంటే పోలీసు వ్యవస్థ ప్రజల్లో ఎంత నమ్మకం పెరిగిందనేది ఇట్టే అర్థమయిపోతుందన్నారు. ఈకార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, , డిప్యూటీ మేయర్ ఫాతిమా, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, శిక్షణ కలెక్టర్ లు రాధికా గుప్తా, మయాంక్ సింగ్, డి ఎఫ్ ఓ సిదర్థ విక్రమ్ సింగ్, అదనపు డీసీపీ సుభాష్ చంద్ర బోస్, ఎ సి పి లు రామోజీ రమేష్, గణేష్, సి ఐ లుస్వామి, శ్రీధర్, సత్యనారాయణ, అంజలి, శ్రీనివాస్, అశోక్, చిట్టిబాబు, ఎమ్ టి ఓ శ్రీనివాస్, అడ్మిన్ అర్ ఐ లు రవి, తిరుపతి, సింహాచలం సాంబశివ రావు, లు సిబ్బంది ఉన్నారు.

అప్త మిత్రుడికి ఆర్థిక సహాయం

- వైద్య ఖర్చుల కోసం 1.80లక్షలు అందజేత

కారేపల్లి, జూన్ 4 (మనం న్యూస్) : ఇప్పుడు పాఠశాలలో చదువుకునే టప్పుడు ఏర్పడిన స్నేహబంధం కాలక్రమేనా కనుమరుగవు తూ ఉంటుంది. ఇక్కడ అలాంటి స్నేహబంధం తమలో ఒక మిత్రుడు కుటుంబానికి ఆసరా నిలిచింది. ముందుకు వచ్చింది. విధి వంచించిన తమ మిత్రుడు కుటుంబానికి తాము అండగా ఉన్నామంటూ ముందు కు వచ్చారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1991-92 నాటి 10వ తరగతి స్నేహితులు. ఇటీవల కాలంలో కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 91 92 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో తమ మిత్రుడు ఖలిలుల్లా ఖాన్ కుటుంబ పరిస్థితి స్నేహితులందరికీ ఎలాగైనా ఆదుకోవాలని ఆనాడు సంకల్పించి అందరి విద్యార్థుల సహకారంతో 1,80,000 మొత్తాన్ని సేకరించి ఆదివారం అందరూ కలిసి అందజేశారు. ఖలిలూల్లాఖాన్ భార్య కిడ్ని వ్యాధితో బాధపడుతూ తప్పని సరిగా కిడ్ని మార్పి చేయాల్సిన పరిస్థితి. కుమారు డు అఖిల్ ఆప్తమోలజిస్ట్ చదువుతున్నాడు. కుటుంబ పరిస్థితో చదువు మధ్యలో ఆపివేశాడు. భార్య చికిత్స కోసం ఆటోను నమ్ముకోని జీవనం సాగిస్తున్నాడు. కిడ్ని దెబ్బతిన్న భార్యకు కిడ్నికి ఇచ్చి కాపాడుకోవటానికి ప్రయత్నిస్తున్న క్రమంలో విధి వక్రీకరించి ఖలిలుల్లాఖాన్ రోడ్డు ప్రమా దంలో గాయపడి ఇప్పుడే కోరుకుంటున్నాడు. మిత్రులు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో అనుకున్నదే తడువుగా కోల్మెన్సి ఇండియా లో డిప్యూటి డైరక్టర్ క్యాడర్లో పని చేస్తున్న ఆదెర్ల రాంబాబు తాను 50 వేలు ఇవ్వటంతో పాటుతోటి మిత్రులను ప్రోత్సహించారు. దీంతో అందరు

కలిసి 1.80 లక్షలు కూడ బెట్టారు. స్నేహితుల స్నేహాన్ని చూసిన కలిలుక నగదు పైకం అందుకున్న వెంటనే అనందబాష్పాలు వెలికి వచ్చాయి. కుటుంబానికి మెరుగైన వైద్య అందటానికి తమ వంతు కృషి చేస్తామని మిత్రులు హామీ ఇచ్చారు. ఈసందర్భంగా సామాజిక విద్యావేత ఎండీ. బాబు మాట్లాడుతూ పూర్వం విద్యార్థులకు విలువలతో కూడి విద్య నందించేవారమన్నారు. దాని ఫలితమే తోటి వారికి సాయం చేసే గుణం అలవడిరదన్నారు. మిత్రుడు అపధ ఉన్నడని, అతని బాధను తమబాధ గా తలంచి సాయం చేయటం హర్షదాయకమన్నారు. ఈకార్యక్రమంలో మిత్ర బృందం శశిధర్, జాకిర్ బాబా, గొడుగు శ్రీను, తొగర రమేష్, ఓరుగంటి రంగనాధ్, ఎస్కె.మతీన్, తుమ్మలపల్లి కోటేశ్వరరావు, సిహెచ్.కమల, నహీమ్, సలీం, కోట రవి, చింతల కృష్ణ పాల్గొన్నారు.

జాతీయోద్యమ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేస్తున్న మతోన్మాదులు

వైరా, జూన్ 4 (మనం న్యూస్) : దేశ సమైక్యతను విచ్ఛిన్నం చేస్తూ ప్రపంచీకరణ, స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో దేశ ఆర్థిక సార్వభౌమ త్వానికి మతోన్మాదులు ప్రమాదం తీసుకువస్తున్నారని స్వతంత్ర పోరాట స్ఫూర్తితో దేశ సమైక్యత, సమగ్రత ను కాపాడుకోవాలని చరిత్ర అధ్యా పకులు డాక్టర్ నాగుర్ అన్నారు, ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వర రావు భవన్ లో వైరా స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బోడపట్ల రవీంద్ర అధ్యక్షతన జరిగిన సదస్సులో భారత స్వతంత్ర పోరాటం పై నాగుర్ ప్రసంగించారు. జాతీయోద్యమంలో కాశ్మీర్ నుంచి కన్యాకు మారి వరకు అన్ని తరగతుల, వర్గాల ప్రజలు భాగస్వామ్యం వహించా రని అన్నారు, భారత స్వతంత్ర పోరాటం దేశ ప్రజల్లో చైతన్యం, త్యాగం నింపింది అన్నారు, రైతాంగ, కార్మిక ఉద్యమాలు, జాతీయోద్య మ లో అంతర్భాగంగా నడిచాయని అన్నారు. ఆర్థిక దోపిడి తోపాటు, వివక్షకు వ్యతిరేకంగా జాతీయోద్యమ నాయకులు కృషి చేశారు అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ జాతీయోద్యమం సమయంలో భూమి ఎజెండా ప్రాముఖ్యత లోకి వ చ్చిందని, గాంధీజీ కూడా సాగు దారులకు భూమి పై హక్కు ఉండాలని కోరారని, మత, కుల, ప్రాంత భావానాలకు అవకాశం లేకుండా భారత జాతి ఐక్యతతో వలస పాలనకు వ్యతిరేకంగా జాతీయోద్యమం కొనసాగిందని అన్నారు. అన్నాడు బ్రిటిష్ ప్రభుత్వం కు అనుకూలంగా వ్యవహరించిన సంస్థలు, వ్యక్తులు వాటి వారసులు నేడు జాతీయో ద్యమ నాయకులు పై తప్పుడు ప్రచారం చేస్తూ దేశమం తటా విద్వేషం నింపుతున్నారని అన్నారు . దేశ సమైక్యత సమగ్రత కోసం కృషి చేయాలని మణిపూర్ లో సోదర భావంతో కలిసి జీవిస్తున్న తెగల మధ్య ఓట్ల రాజకీయం కోసం చిచ్చు పెట్టిన పరిస్థితి దాపురిం చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు పారుపల్లి కృష్ణారావు మందడుపు రామారావు, నారికొండ అమరేంద్ర వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, తోట కృష్ణవేణి, సంక్రాంతి పురుషోత్తం, మల్లెంపాటి ప్రసాద్,రాచభంటి భద్రిన్న, పైడిపల్లి సాంబశివరావు, రుద్రాక్షల నరిసింహ చారి, గుమ్మా నరిసింహరావు, హరి వెంకటేశ్వరావు, గొల్లపూడి ప్రకాశరావు, పారుపల్లి శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు

భద్రాచలం, జూన్ 4 (మనం న్యూస్) : దుమ్ముగూడెం మండల పరిధిలోని వివిధ ప్రాంతాలలో శ్రీనృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి ముందుగా రైతులకు విజయ తిలకం దిద్ది, శాలువా తో సత్కారం చేసి విజయ మాలలను మెడలో వేసి వేద ఆశీస్సులు అందించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య స్వామి మాట్లాడుతూ రైతే రాజు అనే మాట నిజం కావాలని, రైతు లేకపోతే ఈ సృష్టిలో ఏ జీవికి మనుగడ ఉండదని ,చివరికి దైవం కూడా పస్తులే ఉండాల్సి వస్తుందని అంత గొప్ప రైతుకి ప్రతి ఒక్కరూ సమాజంలో గౌరవ మర్యాదలు ఇవ్వాల్సిన భాధ్యత ఉన్నదని అన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతు కళ్ళల్లో ఆనందం చూడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని

పేర్కొన్నారు. జై జవాన్ జై కిసాన్ అనే నినాదం నిజం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ రైతు యలమంచిలి వంశీ కృష్ణ, సంస్థ సభ్యులు, శివ, పురుషోత్తం గుప్త, సతీష్, అనన్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

భద్రాచలం, జూన్ 4(మనం న్యూస్) : భద్రాచలంలోని రంగ నాయకుల గుట్ట మీద ఎస్.ఆర్.ఎస్.ఎ.యు.పి. స్కూల్ (గుట్ట మీద స్కూల్) 1979-85 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు వారి గురువులను సగర్వంగా వేదికకు తీసుకువచ్చి సన్మానించుకొని, వారి ఆశీస్సులను తీసుకున్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనం చేసి, ప్రార్థనాగీతంతో మొదలుపెట్టి, స్వర్గస్తులైన గురువులకు, విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థులు తమ, తమ పాత అనుభవాలను పంచుకొని, మధురానుభూతిని పొందారు. తర్వాత ఆత్మీయ సమ్మేళనాన్ని పురస్కరించుకొని మెమెంటోలు, గిఫ్టు పంచి, సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా ఆనందంగా గడిపారు. ఇందులో పూర్వ విద్యార్థులైన ఇంటూరి నాగేశ్వరరావు (నిజామాబాద్ కన్స్యూమర్ కోర్టు జడ్జి), బంధం శ్రీనివాసరావు, తాండ్ర నరసింహా రావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పలివెల రవికుమార్ అధ్యక్షత న, అమరవాది పురుషోత్తమాచార్యులు, లంక శ్రీను, జంపన వేణు మాధవరాజు, కారుమూరి నాగేశ్వరరావు, టి.ఎస్.వి. రమణ, షేక్ సిలార్, వైదేహి, శ్రీదేవి, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

గ్రందే సాయికృష్ణకి ఘన స్వాగతం

భద్రాచలం, జూన్ 4 (మనం న్యూస్) : భద్రాచలానికి చెందిన పెరుమాళ్ళ నరసింహారావు హైమావతి ప్రథమ కుమార్తె కుమారు డైన గ్రందే సాయి కృష్ణ యూపీఎస్సీ లో ఈ మధ్యన వెలువడిన ఫలితాలలో 292 ర్యాంకు సాధించి హౌరా అనిపించాడు. భద్రాచలం ఆదివారం వచ్చిన సాయి కృష్ణకు ప్రముఖ సంఘ సేవకులు పట్టణ ప్రముఖులు లయన్ గాదె మాధవరెడ్డి, బంధు వులు, స్నేహితులు వెం కటేశ్వర సేవా సమితి, మహిళామణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని పూలదండలు, దృశ్యాలువతో సత్కరించి స్వీట్లు తినిపించారు. మాధ వరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో అత్యున్నతమైన యూపీఎస్సీ లో 292 ర్యాంకు సాధించి భద్రాచలం పట్టణానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చారని అన్నారు .ఒక జిల్లాకి అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ గా ఎంతోమంది పేద ప్రజలకి సర్వీస్ చేసే భాగ్యం అదృష్టం కలిగిందని అటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసి ప్రజల కష్టాలు తీర్చేలా కష్టపడాలని,ఎల్లవేళలా రాముడు ఆశీ స్సులు మీ మీద ఉండాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

మండలంలో మోహన్ నాయక్ విస్తృత పర్యటన

కారేపల్లి, జూన్ 4 (మనం న్యూస్) : సింగరేణి మండలంలో ఖమ్మం జిల్లా బీజేవైఎం కార్యదర్శి, వైరా నియోజకవర్గ బీజేపీ నాయ కులు కట్రావత్ మోహన్ నాయక్ ఆదివారం విస్తృతంగా పర్యటిం చారు. కారేపల్లిలో ముదిరాజ్ సంఘం నాయకులతో సమావేశమై వారు నిర్మించుకుంటున్న పాండవుల గుడి కోసం లక్ష రూపాయలు వితరణ ప్రకటించారు. అనంతరం పేరుపల్లి సమీపంలోని సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకుని ఆలయానికి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి హామీ ఇచ్చారు. కొత్త తండ గ్రామంలో రామాలయం దేవాలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాదెపాడు గ్రామంలో ఇటీవల మరణించిన మద్దేబోయిన కమలమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, సింగరేణి మండల బీజెపి అధ్యక్షుడు దనసరి శ్రీను, ప్రధాన కార్యదర్శి మేకల మల్లేష్, గిరిజన మోర్చా నాయకులు మోహన్, జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్, సింగరేణి మండల బీజేవై ఎం కార్యదర్శి తురక అనిల్, నాయకులు ఈసాల రాంబాబు, సుజా త, ముదిరాజ్ సంఘం పెద్దలు తురక రాంబాబు, తురక సాంబ య్య, పెద్దమ్మ సత్యం, తురక రవి, పెద్దమ్మ బాబు, చింతల సంపత్, గంగరబోయిన సీతరాములు, పేర్ని వెంకన్న, పిట్టల నాగరాజు, తురక కోటయ్య, అల్లం గురవయ్య, పులసం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైరా మున్సిపాలిటీలో పర్యటించిన బాణోత్ మదన్ లాల్

వైరా టౌన్, జూన్ 4 (మనం న్యూస్) : వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ పర్యటించారు. రెండో వార్డ్ లో పుప్పాల అనంతరామయ్య ఇంట్లో ,ఐదో వార్డులో 10 టీవీ రిపోర్టర్ సాధం సాయి ఇంట్లో జరిగిన ఉప్పలమ్మ కార్యక్రమంలో బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పలమ్మ గుడి వద్ద మదన్ లాల్ పూజలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణపల్లి లో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, తన్నీరు నాగేశ్వరావు, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, నల్లబోలు వెంకటరెడ్డి ,వల్లెపు రాము, బత్తుల లింగారావు,రంగ సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మీనారాయణ, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోలీస్ సురక్ష దినోత్సవం

మధిర,జూన్ 4(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర పోలీస్, ఖమ్మం కమిషనరేట్ మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ సురక్ష దినో త్సవాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్ మధిర నందు సిఐ మురళి ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పరిష్కరించబడిన సమస్యలు ఉదాహరణకు డయల్ 100, షీ టీం, బ్లూ కోర్ట్ , సైబర్ క్రైమ్ ,ఫ్రెండ్లీ పోలీస్ మొదలైన అంశాలను గురించి ఎస్ఐ సతీష్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, యువత పాల్గొన్నారు.

స్విమ్మింగ్ నేర్చుకున్న వారికి మెడల్స్ అందజేత

వైరా టౌన్, జూన్ 4 (మనం న్యూస్) : మిషన్ భగీరథ ప్రాజెక్ట్ బిల్డింగ్ వైరా చెరువు దగ్గర వైరా స్విమర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నూతి అనంతరాములు మెమోరి యల్ స్విమ్మర్ అవార్డుల కార్యక్రమం ఆదివారం నిర్వహించా రు. వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతనిప్పు వెంకట య్య అధ్యక్షతన జరిగిన సభలో వైరా సీఐ టీ.సురేష్, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పాల్గొని వేసవి సెలవుల్లో స్విమ్మింగ్ నేర్చుకున్నటువంటి విద్యార్థులు సుమారు 120 మందికి మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ఈత నేర్చుకోవడం వల్ల శారీర కంగా మానసికంగా విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా ఉంటారని, ఫిట్నెస్ పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఊరుకొండ వెంకటే శ్వరరావు, సెక్రటరీ ధూళిపాల నరసింహారావు, సభ్యులు పెద్ది రెడ్డి రామకృష్ణ, బండారుపల్లి రవీంద్రబాబు, పెద్దప్రోలు లక్ష్మ య్య, శ్రీ చావా శ్రీనివాసరావు, ఈత నేర్పిన గురువులు కంక ణాల అర్జున్ రావు, ఊరుకొండ శ్రీనివాస్ రావు, ఏలూరు వెంక టేశ్వరరావు, ఏలూరు రాంబాబు, రాచకొండ నాగరాజు, దరి పల్లి మధు, టీచర్ సత్యేంద్ర, సాదా వంశీ కృష్ణ ,కె.పి. దాసరి హరీష్, సతీష్, పరుచూరి రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్పీ బాలు జయంతి

పాల్వంచ టౌన్, జూన్ 4 (మనం న్యూస్) : గాన గాంధ ర్వులు యస్ పి బాలసుబ్రహ్మణ్యం పుట్టిన రోజు వేడుకలను ఖాసిం న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసిం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ సినిమా ఇండస్ట్రీలో నలభై ముడు వేల పాటలు పాడి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఎన్నో అవార్డులు, రివార్డులు అందు కున్న మహోన్నతమైన వ్యక్తి ఎస్పీ బాలసుబ్రమణ్యం అని కొనియాడారు. అయిన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన పాటలు విన్న ప్పుడల్లా మన బ్రతికే ఉన్నట్టుగా ఉంటుందని అన్నారు. అలాగే బాలు పాడిన కొన్ని పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఖాసిం రహిం మోలా మస్తాన్ జాని భాషా పాల్గొన్నారు.

టీమిండియాను ఒక్కడే గెలిపించేస్తాడు

ఆసీస్ యువ సంచలనం

చెలరేగేస్తే..

డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం ఆస్ట్రేలియా జట్టు కూడా గట్టిగా సిద్ధం అవుతోంది. టీమిండియాను ఎలాగైనా ఓడించిన టెస్టు ట్రోఫీని తమ ఖాతాలో వేసుకోవాలని అనుకుంటోంది. ఈ క్రమంలో తాజాగా ఈ మ్యాచ్ గురించి తన అభిప్రాయాన్ని చెప్పాడు ఆసీస్ యంగ్ ఆల్రౌండర్ కామెరూన్ గ్రీన్. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సాధారణంగానే ఆస్ట్రేలియాతో మ్యాచ్ అంటే చాలు విరాట్ కోహ్లీ రెచ్చిపోతాడు. ఈ టీంపై అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్లలో కోహ్లీ ఒకడు. ఇప్పటి వరకు ఆసీస్తో 24 మ్యాచులు ఆడిన కోహ్లీ 48.26 సగటుతో 1979 పరుగులు చేశాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్లో కూడా కోహ్లీ సూపర్ ఫామ్ చూపించాడు. దీంతో డబ్ల్యూటీసీ ఫైనల్లో కూడా అతను చెలరేగేందుకు ఉవ్విళ్లూరుతున్నాడు. కామెరూన్ గ్రీన్ మాట్లాడుతూ.. 'ఏదైనా బిగ్ స్టేజ్ అయితే విరాట్ కోహ్లీ రెచ్చిపోతాడని నా నమ్మకం. వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ కచ్చితంగా బడా వేదికే. అతను కనుక ఈ మ్యాచ్ గట్టిగా టీమిండియా గెలింపించగలడు కూడా' అని చెప్పాడు. గ్రీన్ కూడా ఐపీఎల్లో అద్భుతంగానే రాణించాడు. మినీ వేలంలో భారీ ధర పలికిన ఆటగాళ్లలో గ్రీన్ ఒక్కడే ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే సడెన్గా పొట్టి ఫార్మాట్ నుంచి టెస్టులకు మారడంలో తనకేమీ ఇబ్బంది లేదని క్లారిటీ ఇచ్చాడు. 'మైదానంలో దిగి ఆడేవాడికి టెస్టు క్రికెట్ కన్నా మంచి ఆట మరొకటి ఉండదు. మంచి టెన్షన్ ఉంటుంది. ఆ ఒత్తిడిని తట్టుకున్న ఆటగాళ్లే బెస్ట్ అని నా నమ్మకం' అని చెప్పాడు. ఇప్పటి వరకు భారత్పై గ్రీన్ ఆరు టెస్టు మ్యాచులు ఆడాడు. వీటిలో 371 పరుగులతో ఆకట్టుకున్నాడు. అయితే బంతితో పెద్దగా రాణించలేదు. కానీ ఇంగ్లండ్ పరిస్థితుల్లో అతను ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.

ఫైనల్‌కు ముందు ఆసీస్‌కు గట్టి షాక్..

డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం ఆస్ట్రేలియా టీం చాలా కష్టపడింది. అయితే ఈ కీలకమైన మ్యాచ్కు ముందు ఆస్ట్రేలియా జట్టుకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆసీస్ స్టార్ పేసర్ జోష్ హాజిల్వుడ్ ఈ మ్యాచ్ ఆడటం లేదని తెలుస్తోంది.

ఈ వార్త విన్న అభిమానులు కూడా ఆశ్చర్య పోతున్నారు.

డబ్ల్యూటీసీ ఫైనల్లో భారత్, ఆస్ట్రేలియా ఢీకొట్టేందుకు రెడీ అవుతున్నాయి. అయితే ఈ మ్యాచ్లో ఆసీస్ స్టార్ పేసర్ జోష్ హాజిల్ వుడ్ ఆడటం లేదని తెలుస్తోంది. దీంతో ఈ మ్యాచ్ కోసం ఆస్ట్రేలియా ఎంపిక చేసిన 15 మంది బృందంలో చివరి నిమిషంలో మార్పులు చేయాల్సి వచ్చింది. కొన్ని రోజుల క్రితం ఐపీఎల్లో కూడా హాజిల్వుడ్ పెద్దగా ఆకట్టుకోని సంగతి తెలిసింది. ఆసీస్ జట్టు బౌలింగ్ భారాన్ని స్టార్క్తో కలిసి మోస్తున్న హాజిల్వుడ్ కొంత కాలం క్రితం గాయపడ్డాడు. ఈ క్రమంలో భారత్తో జరిగిన టెస్టు సిరీస్కు కూడా అతను ఎంపిక కాలేదు. ఆ తర్వాత జరిగిన వన్డే సిరీస్ కూడా ఆడలేదు. అయితే అనంతరం జరిగిన ఐపీఎల్ సగం ముగిసిన తర్వాత ఆర్సీబీతో చేరాడీ ఆసీస్ స్టార్. కానీ ఇక్కడ కూడా పెద్దగా రాణించలేకపోయాడు.

ఈ నెలలో జరిగే వరల్ టెస్టు ఛాంపియన్షిప్లో అతను ఆసీస్కు చాలా కీలకంగా మారతాడని అంతా అనుకున్నారు. అలాంటి సమయంలో అదే గాయం తిరగబెట్టడంతో హాజిల్వుడ్ మరోసారి ఇబ్బందుల్లో పడ్డాడు. దీంతో ఆస్ట్రేలియా బృందంలో మళ్లీ మార్పు చేయాల్సి వచ్చిందని సమాచారం. అతని విషయంలో అంత రిస్క్ తీసుకోవడం కరెక్ట్ కాదని ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు భావించిందట.

ఆసీస్ బృందం: ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ క్యారీ, కామెరూన్ గ్రీన్, మార్కస్ హారీస్, ట్రావిసె హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లియాన్, టాడ్ మర్ఫీ, మైకేల్ నెజర్, స్టీవెన్ స్మిత్, మిచెల్ స్టార్క్, డేవిడ్ వార్నర్

పెట్టుబడికి ఫలితం లేదు..

ఐపీఎల్ ముగిసినా కూడా దానిపై చర్చ ఇంకా చల్లారలేదు. ఈ క్రమంలోనే ఒక్కో టీం వదిలేసే ప్లేయర్లు ఎవరనే చర్చ జరుగుతూనే ఉంది. తాజాగా ఈ విషయంపై మరో ఆసక్తికర విషయం వెలుగు చూసింది. ప్రముఖ కామెంటేటర్, టీమిండియా మాజీ ఓపెనర్ ఆకాష్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ ఏడాది కూడా కనీసం ప్లేఆఫ్స్ చేరుకోలేకపోయిన పంజాబ్ కింగ్స్ కఠిన నిర్ణయం తీసుకుంటుందని చోప్రా అభిప్రాయపడ్డాడు. మినీ వేలంలో ఏకంగా రూ.18.5 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన శామ్ కర్రాన్ వచ్చే సీజన్లో ఈ జట్టుతో ఉండటం కష్టమని అంటున్నాడీ క్రికెట్ పండితుడు. ఈ ఏడాది పంజాబ్ తరపున 13 మ్యాచులు ఆడిన అతను 135.96 స్ట్రైక్ రేటుతో 276 పరుగులు చేశాడు. అయితే అంతకుముందు చెన్నై తరపున అద్భుతంగా రాణించిన కర్రాన్.. పంజాబ్ తరపున అంత గొప్పగా ఆడలేదనే చెప్పాలి. మినీ వేలంలో ఇంత భారీ ధర పలకడం కూడా అతనిపై ఒత్తిడి పెంచింది. సెహ్వాగ్, గవాస్కర్ వంటి వారు బహిరంగంగానే అంత భారీ ధరకు కొన్న కర్రాన్.. పంజాబ్ టీంకు ఏం చేశాడని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే అతన్ని వచ్చే సీజన్కు వదిలేయాలని పంజాబ్ అనుకుంటోందట.

పూర్తి డిఫరెంట్ లుక్‌లో..

టాలెంటెడ్ డైరెక్టర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా 'వేదాళం' రీమేక్ 'భోళా శంకర్' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఐతే ఈ సినిమాలో కీర్తి సురేష్, చిరంజీవికి చెల్లెలిగా నటిస్తోంది. ఈ సినిమాలో ప్రధానంగా సెంటిమెంట్ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సిస్టర్ సెంటిమెంట్ సినిమాలో హైలైట్గా ఉంటుంది. అయితే.. ఈ ఎమోషనల్ సీన్స్లో మెగాస్టార్-కీర్తి సురేష్ పోటీ పడి నటించారట. గతంలో రక్తసంబంధం సినిమాలో ఎన్టీఆర్-సావిత్రి మధ్య ఎలాంటి ఎమోషన్ వర్కౌట్ అయిందో.. భోళా శంకర్లో కూడా ఆ రేంజ్ సెంటిమెంట్ వర్కౌట్ అయిందని టాక్ నడుస్తోంది. ఇక మెగాస్టార్ తన కెరీర్లో 'భోళా శంకర్' పాత్ర కోసం పూర్తి డిఫరెంట్ లుక్లో కనిపించబోతున్నారు. ఆ మధ్య చిరు కొత్త లుక్ కూడా సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. ఆ లుక్ ఈ సినిమాలోదేనట. ఇక మెహర్ రమేష్ కూడా ఈ సినిమా స్క్రిప్ట్ను బాగా డిజైన్ చేశాడు. కథలోని మెయిన్ ఎమోషన్స్ అన్నీ అద్భుతంగా వచ్చాయట. ఎంతైనా హీరోలను స్టైలిష్గా చూపించడంలో మెహర్ రమేష్కి మంచి టాలెంట్ ఉంది. మరీ మెగాస్టార్ను మెహర్ రమేష్ ఎంత కొత్తగా చూపిస్తాడో చూడాలి.

ఆదిపురుష్ స్ట్రీమింగ్ పార్టనర్ లాక్.?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ఇప్పుడు నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో మోస్ట్ అవైటెడ్గా రిలీజ్కి సిద్ధంగా ఉన్న చిత్రం ఆదిపురుష్ కూడా ఒకటి. మరి ఈ జూన్ లోనే రాబోతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎన్నో అంచనాలు పెట్టుకొని ఉండగా ఈ సినిమా గ్రాండ్ ప్రీ రిలీజ్ కోసం కూడా ఆసక్తిగా ఉన్నారు. ఇక మరో పక్క అయితే ఈ భారీ చిత్రం ఓటిటి డీల్కి సంబంధించి అయితే ఇంట్రెస్టింగ్ టాక్ ఇపుడు వైరల్ అవుతుంది. ఆదిపురుష్ ఓటిటి హక్కులు అయితే ప్రముఖ స్ట్రీమింగ్ యాప్ ప్రైమ్ వీడియో వారు ఫ్యాన్సీ రేటు ఇచ్చి కొనుగోలు చేసినట్టుగా తెలుస్తుంది. దీంతో అయితే ఆదిపురుష్ పోస్ట్ థియేట్రికల్ రిలీజ్ ప్రైమ్ వీడియోలో విట్నెస్ చెయ్యొచ్చు. ఇక దీనిపై అధికారిక క్లారిటీ త్వరలోనే రానుంది. అలాగే ఈ సినిమా ఈ జూన్ 16న వరల్ వైడ్గా 2డి, 3డి ఫార్మాట్లో అయితే గ్రాండ్గా రిలీజ్ కాబోతుంది.

క్షణాదిలో కన్నా నిర్మాతగా గార్గి వంటి కంటెంట్ ఓరియెంట్ సినిమాలు

దక్షిణాదిలో బిజీయెస్ట్ నటిమణులలో ఐశ్వర్య లక్ష్మీ ఒకరు. సౌత్ లోని అన్ని భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ తెగ బిజీగా గడుపుతుంది ఈ కేరళ కుట్టి. ఇక గతేడాది జూన్ మాసంలో విడుదలైన గాడ్స్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఈ బ్యూటీ. ఆ తర్వాత అమ్ము వెబ్ సిరీస్, పొన్నియన్ సెల్వన్, మట్టి కుస్తీ వంటి సినిమాలతో తెలుగు వారికి మరింత దగ్గరైంది. నటిగానే కాకుండా నిర్మాతగానూ గార్గి వంటి కంటెంట్ ఓరియెంట్ సినిమాలు రూపొందించి మంచి పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు మలయాళంలో దుల్కర్తో కలిసి కింగ్ ఆఫ్ కోత సినిమా చేస్తుంది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో నటిని అవుతానంటే తన పేరెంట్స్ వ్యతిరేకించారని వెల్లడించింది. ఐశ్వర్య లక్ష్మీ తాను ఎంబిబిఎస్ చదివానని, డాక్టర్ ను కాబోయి యాక్టర్ ను అయ్యానని చెప్పింది. సినిమాల్లోకి రావడంపై తన తల్లిదండ్రులకు నెగిటివ్ అభిప్రాయం ఉందని తెలిపింది. సమాజంలో విన్న మాటల ప్రకారం సినిమా రంగంపై వాళ్లకు చెడు అభిప్రాయం ఏర్పడిందని, దాంతో యాక్టింగ్ను గౌరవప్రదమైన కెరీర్గా వాళ్లు భావించలేరని వెల్లడించింది. ఇప్పటికీ తన సినీ కెరీర్ వారికి ఇష్టం లేదని చెప్పింది. తన దృష్టిలో సినిమా పరిశ్రమలో కొనసాగడం అంత సులభమైన కాదని, ప్రతి రోజూ పోరాటం చేయాల్సి వస్తుందని ఈ బ్యూటీ చెప్పుకొచ్చింది.

మనం సినిమా
manamcinema

పాతికేళ్ల కుర్రాడిగా సీనియర్ హీరో ?

విజువల్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ భారతీయుడు 2. కాగా ఎన్నో అడ్డంకులను అధిగమించి మళ్ళీ మొదలైన ఈ సినిమా పై ఇప్పుడు ఓ క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే ఓ ఎపిసోడ్ లో కమల్ హాసన్ 25 ఏళ్ల యువకుడిగా కనిపించబోతున్నాడు. విఎఫ్ఎక్స్ సహాయంతో కమల్ ను దర్శకుడు శంకర్ యంగ్ లుక్ లో చూపించబోతున్నాడు. ఇక ఈ సినిమా కథలో మెయిన్ మ్యాటర్ విషయానికి వస్తే.. నార్త్ నుంచి వచ్చి దేశాన్ని ఏలుతున్న నాయకులు సౌత్ ఇండియా పై, ఇక్కడ రాష్ట్ర ప్రజల పై చిన్నచూపు చూస్తారని ఈ సినిమాలో చూపించబోతున్నారట. మొత్తానికి సౌత్ రాజకీయ నాయకుల పై నార్త్ నాయకులు స్వార్థపూరితమైన నిర్ణయాలను ఎలా తీసుకుంటున్నారని కూడా చూపించబోతున్నారట. కాగా ఇప్పటికే చాలా వరకు షూటింగ్ జరుపుకున్న 'భారతీయుడు 2'లో కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే రకుల్ ప్రీత్ సింగ్ కూడా మరో కీలక పాత్రలో నటిస్తోంది. ఇక భారతీయుడు 2 చిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు నాటికి షూటింగ్ అంతా కంప్లీట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాకి అనిరుద్ సంగీతం అందిస్తుండగా లైకా ప్రొడక్షన్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.